సాక్షి 24|7

వైఎస్‌ఆర్ జిల్లా

ఆదివారం 20-8-2017


ధంకా మోగించి, పరివర్తన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మట్కా మానండి..

జీవితం బాగు చేసుకోండి

- జూదంతో కుటుంబాలు నాశనం
- సులభంగా డబ్బు రాదు.. కష్టపడితేనే సాధ్యం
- మట్కా రహిత జిల్లాగా తీర్చిదిద్ది అభివృద్ధికి బాటలు వేద్దాం
- ఆ మహమ్మారిని పారదోలేందుకు పరివర్తన కార్యక్రమం ఏర్పాటు
- జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టర్ బాబూరావు, ఎస్పీ బాబూజీ

-11 లో..


మట్టి గణపతి... మనసాస్మరామి...

SUNDAY SPECIAL

పార్వతీ తనయుడు, ఏకదంతుడు, ప్రథమ పూజ్యుడు వినాయకుడు పూజలందుకునేందుకు సిద్ధమవుతున్నాడు. మరో ఐదు రోజుల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో పల్లె, పట్నం అన్న తేడా లేకుండా చవితి సందడి స్పష్టంగా కనిపిస్తోంది. అయితే సర్వ విఘ్నాలు తొలగించే ఏకదంతుడి విగ్రహాలు సకల జీవకోటికి హాని కలిగించకుండా ఉండాలంటే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాలు కాకుండా మట్టి ప్రతిమలను కొలువుదీర్చి పూజలు చేయాలని మేధావులు, విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు.

8,9 లో


గండిలో పోటెత్తిన భక్తులు

❖ జై..చిరంజీవ!

9 లో..

- జిల్లాలో కూరగాయల సాధారణ సాగు 14,899 హెక్టార్లు
- ప్రస్తుతం సాగైన విస్తీర్ణం 4,150 హెక్టార్లు
- టమాటా 1,510 హెక్టార్లు
- ఉల్లిగడ్డలు 987 హెక్టార్లు
- వంగ పంట 330 హెక్టార్లు
- బెండకాయలు 125 హెక్టార్లు
- మిరప పంట 525 హెక్టార్లు
- అన్నిరకాల కూరగాయల ఉత్పత్తి రోజుకు 320 టన్నులు
- వినియోగం రోజుకు 420 టన్నులు
- జిల్లాలో కూరగాయల కొరత 100 టన్నులు

ఏమోయ్ ఉల్లిగడ్డ నీ ధర జోరుగా ఉంది గదోయ్...జనం కళ్లల్లో కోయకుండానే నీరు తెప్పిస్తున్నావ్..! ఆ నీ ధర తక్కువేమోయ్ టమాటా.. నిన్న మొన్నటి దాకా నిప్పులు కురిపించి కిందకు దిగావ్, మళ్లీ ఎగబాకుతున్నావ్, నీ సంగతి ఎవరకు తెలీదని..! ...సరేలే నీ ధర మొన్నటి దాకా నేల బాకుతుండింది, ఇప్పుడేమో రోజురోజుకు పైకెక్కుతున్నావ్..! ఇలా టమాటా, ఉల్లిగడ్డల ధరల పోటాపోటీగా నింగిన్నంటుతుండగా సామాన్యుడు మాత్రం గుల్లవుతున్నాడు. ఈరోజు ఉన్న రేట్లు రేపటికి మారిపోతున్నాయి. వీటికి తోడు చిక్కుళ్లు, క్యారెట్, బీన్స్, కాకర తదితరాలు చుక్కలంటుతుండటం చూస్తే బాబోయ్ కూరగాయలు అంటూ జనం భయపడుతున్నారు. జిల్లాలో సాగు తగ్గడమే దీనికి కారణమని అధికారులంటున్నారు.



సాగు తగ్గె.. ధర పెరిగే..

- టమాటా, ఉల్లిగడ్డలు పోటాపోటీ ధరలు
- మళ్లీ అర్ధ సెంచరీకి చేరిన టమాటా ధర
- అర్ధ సెంచరీకి చేరువలో ఉల్లిగడ్డల ధర
- సామాన్యునికి దడ పుట్టిస్తున్న ధరలు
- వర్షాభావంతో పడిపోయిన సాగు

కడప అగ్రికల్చర్:

చుక్కలనంటే రీతిలో రోజురోజుకు కూరగాయల ధరల పెరుగుదలను చూసి సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. రుచికరం కోసం కూరల్లో వాడే కొత్తిమీర కట్ట కొనాలన్నా కష్టంగానే ఉంది. మార్కెట్‌కు వెళ్లాలంటేనే - మిగతా 2లో▶

దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా



ప్రభుత్వస్థలంలో చేపట్టిన ఇంటినిర్మాణం

సుండుపల్లి: మండలకేంద్రంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన సుమారు రూ.50 లక్షలకుపైగా విలువ చేసే ప్రభుత్వభూమి ఏడు సెంట్లు ఉంది. పీలేరు రోడ్డు తూర్పు దిక్కున అత్యంత విలువైన ఆ భూమిపై రహంతుల్లా అనే వ్యక్తి కన్నేశాడు. ఇటీవల దర్గాగా కబ్జా చేసి భవన నిర్మాణం చేపట్టాడు. నాలుగురోజుల క్రితం వరుసగా సెలవులు రావడంతో అదే అదునుగా తన పట్టాభూమి పక్కన ఉన్న సర్వేనంబర్ 2151–3 ప్రభుత్వభూమిని ఆక్రమించేశాడు. పనిలోపనిగా వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించాడు. ప్రస్తుతానికి అది పిల్లర్ల దశకు చేరుకుంది. చాలా వేగంగా పనులు సాగుతున్నాయి. నిర్మాణానికి కావాల్సిన ఇటుక, కాలుపురాళ్లు, మెటల్ తదితర సామగ్రి అంతా పిద్ధంగా ఉంచుకుని భవనం పనులు చేపట్టాడు. దీనిపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.

వాగు కనుమరుగు: 2151–3 సర్వే నంబర్‌లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం వాగు, ఆయకట్టు బంజరుభూమి కలదు. గతంలో అప్పన్న కుంట నిండి మొరవ వచ్చి 2151–3 సర్వేనంబర్‌లోని వాగులోకి నీళ్లు వెళ్లేవి. అదేవిధంగా ప్రస్తుతం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో అప్పన్నకుంట మధ్యభాగంలో తూము కలదు. ఆ తూములో నుంచి నీళ్లు కిందిప్రాంతమైన ఆయకట్టుకు వచ్చేవి. రానురానూ వంకలను సైతం కబ్జాలకు పాల్పడుతుండటంతో అవి కనిపించడం లేదు. ఉన్న 7 సెంట్ల ప్రభుత్వభూమిలో నిర్మాణం చేపట్టారు. దీంతో నీరు వచ్చే మార్గం లేనట్లే.

నోటీసులు జారీ చేస్తాం: డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వరస్వామిని ఈ విషయంపై వివరణకోరగా నా పై అధికారి తహసీల్దార్ ఉన్నారని ఆయనను అడగాలని తెలిపారు. అనంతరం సాక్షి సుండుపల్లి ఇన్‌చార్జి తహసీల్దార్ నారాయణరెడ్డిని వివరణకోరగా కబ్జాకు పాల్పడిన వారికి నోటీసులు జారీచేస్తామని పేర్కొన్నారు. సంఘటనాస్థలానికి తమ సిబ్బందిని పంపించి తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

మెమోలు జారీ..!

పీలేరు రోడ్డు తూర్పువైపున బీఎస్ఎన్ఎల్ సమీపంలో ప్రభుత్వభూమిలో ఇంటినిర్మాణం చేపడుతున్న విషయం సాక్షి వెలుగులోకి తేవడంతో కదలిక వచ్చింది. స్థానిక వీఆర్ఓ, ఆర్ఐ సుండుపల్లి పట్టణకేంద్రంలో ప్రభుత్వభూమి కబ్జా అవుతుంటే ఏమిచేస్తున్నారో సంజాయిషీ రూపంలో తెలపాలని మెమోలు జారీ చేసినట్లు రెవెన్యూ క్షేత్రస్థాయి సిబ్బంది చెప్పారు.

❖ ఎర్రగుంట్లకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల బైక్‌పై ప్రొద్దుటూరు వస్తుండగా పోట్లదుర్తి సమీపంలోకి రాగానే స్పీడ్ బ్రేకర్ వద్ద కింద పడిపోయాడు. స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి పంపించగా వైద్యులు పరిశీలించి కుడి కాలు విరిగిందని చెప్పారు. ఆస్పత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవ ఉన్నా కొందరు సిబ్బంది సూచన మేరకు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

❖ రాజుపాళెం మండలానికి చెందిన ఒక గర్భిణీ స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుంటోంది. మొదటి కాన్పు కనుక సిజేరియన్ చేయాల్సి వస్తుందేమోనని, అంత డబ్బు పెట్టుకునే స్థోమత లేకపోవడంతో ఆమెను ఇటీవల జిల్లా ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. పరిశీలించిన వైద్యురాలు వార్డులో అడ్మిట్ చేయమని చెప్పారు. అయితే కొందరు సిబ్బంది 'ఎక్కడ చూపించుకున్నావో అదే ఆస్పత్రికి వెళ్లు, ఇక్కడ సరిగా పట్టించుకోరని' వారికి ఉచిత సలహాలు ఇచ్చారు.

❖ ఈ విషయాన్ని ఆర్ఎంఓ దృష్టికి తీసుకెళ్లడంతో తర్వాత ఆమెను అడ్మిట్ చేసుకున్నారు. ఇదీ జిల్లా ఆస్పత్రిలో వైద్యసిబ్బంది తీరు..

జిల్లా ఆస్పత్రిలో కమీషన్ల కక్కుర్తి

- దళారుల పాత్ర పోషిస్తున్న ఆస్పత్రి సిబ్బంది
- ఆపరేషన్‌కు వచ్చిన పేషెంట్లను ప్రైవేట్‌కు పంపిస్తున్న వైనం
- ఖాళీగా ఎముకలు, కీళ్ల వార్డు
- స్పష్టంగా కనిపిస్తున్న పర్యవేక్షణ లోపం

<u>ప్రొద్దుటూరు క్రైం :</u>

జిల్లా ఆస్పత్రిలో దళారుల రాజ్యం నడుస్తోంది. కమీషన్ల కోసం ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బందే దళారుల అవతారం ఎత్తారు. స్థానికంగా ప్రైవేట్ ఆస్పత్రులతో సంబంధాలు పెట్టుకొని జిల్లా ఆస్పత్రికి వచ్చిన కేసులను అక్కడికి పంపిస్తున్నారు. ఇక్కడ వైద్యం సరిగా చేయరని, డాక్టర్ పట్టించుకోరని రోగులను భయపెట్టి ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లేలా చేస్తున్నారు. దీంతో కొందరు ఆస్పత్రిలోని ఓపీ వరకూ రాకుండానే వెనుతిరుగుతున్నారు. ఉన్నతాధికారులు కూడా వారి వలలో పడ్డట్లు ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళితే.. జిల్లాలో రిమ్స్ తర్వాత అతిపెద్ద జిల్లా ఆస్పత్రిని ప్రొద్దుటూరులో ఏర్పాటు చేశారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి వందలాది మంది రోగులు వైద్యం కోసం రోజు ఇక్కడికి వస్తుంటారు. అలాగే పట్టణంలో సుమారు 40కి ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. రోజు వారి పేషెంట్లతో పాటు రోడ్డుప్రమాదాల్లో గాయపడిన వారిని ఇక్కడికే తీసుకొని వస్తారు. ఆస్పత్రిలో రోజు వివిధ విభాగాలకు సంబంధించి 15కు పైగా శస్త్రచికిత్సలను నిర్వహిస్తుంటారు.





పేషెంట్లు లేక ఖాళీగా ఉన్న ఆర్థో వార్డు (ఇన్‌సెట్) ఆర్థో వార్డు తలుపులు తీసిన దృశ్యం

ఏ గ్రేడ్ ఆస్పత్రికి దళారుల బెడద

గతంలో సీ గ్రేడ్ ఉన్న ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది కృషితో ఏ గ్రేడ్ సాధించింది. ఓపీ, ఐపీతో పాటు ఆపరేషన్లు కూడా భారీగా పెరగడంతో ఆస్పత్రి గ్రేడు మెరుగుపడింది. ఇలాంటి ఏ గ్రేడు ఆస్పత్రికి దళారులు బెడద ఎక్కువైంది. ఆర్థో వార్డులో తరచూ పేషెంట్లు మాయం అవుతున్నారని వైద్యుడు డేవిడ్‌రాజ్ చాలాసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తిని కూడా వైద్యుడికి తెలియకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏ పాటిదో అర్థం అవుతుంది.

వార్డులో ఎవరు ఉన్నారు, ఎవరు బయటికి వెళ్తున్నారనే సమాచారం కూడా అధికారుల వద్ద లేకపోవడం వారి పని తీరుకు అద్దం పడుతోంది. ఆస్పత్రిలో రెండు అంబులెన్స్‌లు ఉన్నా కమీషన్లకు ఆశపడి కొందరు సిబ్బంది ప్రైవేట్ అంబులెన్స్‌ల్లో రోగులను బయటి ప్రాంతాలకు పంపిస్తున్నారు.

ఖాళీగా ఆర్థో వార్డు

జిల్లా ఆస్పత్రిలోని ఆర్థో వార్డు ఖాళీ అయింది. మూసిన వార్డు తలుపులు శనివారం తెరచుకున్నాయి. అయితే అందులో పేషెంట్లు మాత్రం లేరు. శుక్రవారం నలుగురు ఇన్‌పేషెంట్లు ఉండగా ఆర్థో సర్జన్ డేవిడ్‌రాజ్ నిర్వాకం వల్ల వారు ఇళ్లకు వెళ్లిపోయారు. మిగతా వార్డుల్లోని ఇన్‌పేషెంట్లు ఉండగా ఆర్థో విభాగంలో ఉన్న పేషెంట్లు ఎందుకు బయటికి వెళ్తున్నారని వైద్యుడు డేవిడ్ రాజ్ ఆస్పత్రి అధికారులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. శుక్రవారం మెడికల్ సూపరింటెండెంట్‌పై దాడి జరగడానికి ఒక విధంగా ఈ సంఘటనే కారణమని తెలుస్తుంది. జిల్లా ఆస్పత్రిలో కష్టపడి రోగులకు సేవలు అందించే డాక్టర్లు చాలామంది ఉన్నారు. అయితే ఒకరిద్దరు వైద్యులు, సిబ్బంది నిర్వాకం వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తోంది. ఇప్పటికైనా ఇంటి దొంగలకు కళ్లెం వేస్తే పేదలకు మరింత మెరుగైన వైద్యం లభిస్తుంది.

టీడీపీ నాయకుల ఆధిపత్య పోరు

ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేసిన మున్సిపల్ కమిషనర్

ప్రొద్దుటూరు టౌన్ : మున్సిపాలిటీలో టీడీపీ నేతల వర్గపోరుకు ఇద్దరు సిబ్బంది బలయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి నుంచి సస్పెండ్ చేయాలన్న ఉత్తర్వులు అందుకున్న కమిషనర్ శేషన్న సిబ్బంది నుంచి ఎలాంటి వివరణ తీసుకోకుండా శనివారం సాయంత్రం సస్పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వడంపై సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ సందర్భంగా ప్రొద్దుటూరులో ఉన్న 22 మసీదులకు సున్నం, నీటి సమస్య, మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని వైస్ చైర్మన్ లెటర్ హెడ్‌పై కలెక్టర్‌కు లేఖ రాశారు. దీనిపై స్పందించి కలెక్టర్ ఒక్కో మసీదుకు రూ.8 వేల చొప్పున మొత్తం రూ.1.76 లక్షల డీడీలను మున్సిపాలిటీకి పంపారు. కమిషనర్ సంతకం అయ్యాక డిస్‌పాచ్ క్లర్క్ షఫీవుల్లా వద్దకు వచ్చాయి. అతను రికార్డులో ఎంట్రీ చేసుకొని ఈ–1 అసిస్టెంట్ ఎన్.భాస్కర్ వద్దకు పంపారు. అక్కడి నుంచి ఇంజనీరింగ్ శాఖ ద్వారా ఈ–1 తిరిగి డిస్‌ప్యాచ్‌కు పంపారు. డిస్‌ప్యాచ్ క్లర్కు మసీదులకు సంబంధించి మతపెద్దలకు డీడీలను అప్పగించారు. కాగా టీడీపీలో కౌన్సిలర్‌గా ఉన్న వీఎస్ ముక్తియార్ వర్గం తామే మసీదులకు డబ్బులు ఇప్పించామని ప్రచారం చేసుకుంటోందంటూ చైర్మన్‌కు ఫిర్యాదులు అందాయి. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసి డీడీలను ఎలా బయటి వ్యక్తులకు ఇచ్చి పంపిణీ చేయిస్తున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై గత మూడు రోజులుగా చైర్మన్‌కు ఒత్తిడి పెరిగింది. డీడీలు గల్లంతయ్యాయని చైర్మన్‌కు చెప్పకుండా ముక్తియార్ వర్గంలోని ముస్లిం పెద్దలకు ఇచ్చిన సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ చర్చ జరిగింది.

కమిషనర్‌కు ఎంపీ ఫోన్: ఈ వ్యవహారం ఎంపీ రమేశ్ నాయుడు దృష్టికి ముక్తియార్ తీసుకెళ్లారు. దీంతో కమిషనర్‌కు ఆయన ఫోన్ చేసినట్లు సమాచారం. సస్పెండ్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలిసింది. మీరు సంతకం చేసిన తర్వాతే సిబ్బంది వద్దకు డీడీలు వెళ్లడం, వారు పంపిణీ చేయడంలో తప్పేంటని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని, డబ్బు దుర్వినియోగం కాకుండా సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించినట్లు తెలిసింది.

కోర్టును ఆశ్రయిస్తున్న సిబ్బంది: తాము డబ్బు దుర్వినియోగం చేయకపోయినా సస్పెండ్ చేసిన కమిషనర్‌పై సిబ్బంది కోర్టును ఆశ్రయిస్తున్నారు. డీడీలను కమిషనర్ సంతకం అయ్యాకనే మసీదు కమిటీలకు పంపిణీ చేశామని, తమ నుంచి ఎలాంటి వివరణ అడగకుండా, మెమోలు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం బాధాకరమని సిబ్బంది వాపోతున్నారు.

కమిషనర్ ఏమంటున్నారంటే...

మసీదులకు వచ్చిన డీడీల వ్యవహారంలో సిబ్బంది నిబంధనలు పాటించలేదని మున్సిపల్ కమిషనర్ శేషన్న తెలిపారు. అందుకే సస్పెండ్ చేశామన్నారు. ఎంపీ ఫోన్ చేసిన విషయంపై అడుగ్గా వాస్తవమే అన్నారు.

సాగు తగ్గె.. ధర పెరిగే..

▶ మొదటిపేజీ తరువాయి

చిరుద్యోగులు, సామాన్యులు వెనుకడుగు వేస్తున్నారు. తీవ్ర వర్షాభావం వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గింది. దీని కారణంగా అటు తెలంగాణ, ఇటు కర్ణాటక నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దళారుల చేతివాటంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి.

మండిపోతున్నాయి: ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో అన్నిరకాల కూరగాయలను కలిపి 14,899 హెక్టార్లలో సాగు చేస్తారు. ఈ సీజన్‌లో ఒక పక్క వర్షాభావం, మరో పక్క అడుగంటిన భూగర్భజలాలతోను, ఇంకో పక్క అరకొర పంటకు వాతావరణం కారణంగా తెగుళ్లు ఆశించడంతో పంట సాగు, ఉత్పత్తి సగానికి సగం తగ్గిపోయింది. టమాటా 8,300 హెక్టార్లకుగాను, కేవలం 3,500 హెక్టార్లలోనే సాగైంది. ఉల్లి పంట సాధారణ సాగు 3,824 హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా కేవలం 2,120 హెక్టార్లకు పడిపోయింది. జిల్లాలో వర్షం పక్కనబెడితే, భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో రైతులు పంటల సాగుకు వెనుకంజ వేస్తున్నారు. ఫలితంగా కూరగాయల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రతి ఒక్కరు రూ.500 వెచ్చిస్తేగాని సంచి నిండా కూరగాయలు రావడం లేదు. కిలో టమాటా రూ.20 నుంచి నేడు రూ.50లకు చేరింది. ఉల్లిగడ్డలు కిలో రూ.12ల నుంచి 25లకు అటు నుంచి రూ.30–40లకు చేరింది. నేడో రేపో ఆ ధర కూడా అర్ధ సెంచరీకి చేరుకోనుంది.

వ్యాపారుల్లోనూ కలవరం

కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో వ్యాపారులు కూడా ఆందోళన చెందుతున్నారు. బెంగళూరు, చింతామని, చిక్‌బల్లాపూర్, కోలార్ ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారు. దళారుల చేతివాటం, రవాణాఖర్చులు వెరసి ధరల పెరుగుతున్నాయని చెబుతున్నారు. పెద్ద మొత్తంలో కూరగాయలను తెప్పించే వ్యాపారులకు సకాలంలో అమ్ముడుపోక నిలబడిపోతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూరగాయలను తెప్పించేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు.

ఈ ధరలతో అమ్మలేకున్నాం



ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో తెచ్చిన కూరగాయలు సక్రమంగా అమ్ముడుపోక అవస్థలు పడాల్సి వస్తోంది. ఎక్కువ మొత్తంలో తెప్పించాలంటే భయమేస్తోంది. గిరాకీ పోతుందని, నిత్యం వచ్చేవాళ్లను పోగొట్టుకోలేక తెప్పించినా అన్ని అమ్ముడుపోవడం కష్టంగా ఉంది. –సుబ్బమ్మ, రైతు బజారు, కడప

కొనలేకున్నాం



ఇప్పుడున్న ధరలతో వారానికి సరిపడా కూరగాయలను కొనలేకపోతున్నాం. పావు కిలోతోనే పరిపెట్టుకోవాల్సి వస్తోంది. రెండుపూటలా కూరలు చేయాలంటే భయమేస్తోంది. ఒకేసారి ధరలు పెరగడంతో మార్కెట్‌కు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉంది.–లక్ష్మీనరసమ్మ, రామకృష్ణనగర్, కడప

ధారుణం

తాతను హతమార్చిన మనవడు

- ఆస్తి వివాదాలే కారణమంటున్న పోలీసులు
- వేంపల్లె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు


హత్యకు గురైన బోడసాని పెద్ద గంగన్న

వేంపల్లె : తనకు ఆస్తి ఇవ్వలేదనే కారణంగా ఓ మనవడు తన తాతను హతమార్చిన సంఘటన వేంపల్లె మండలంలో చోటు చేసుకుంది. హతుడు బోడసాని పెద్ద గంగన్న (70) కుమార్తె వెంకట సుధావతి ఫిర్యాదు మేరకు మనవడు మైఖేల్ మదన కామరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె గ్రామంలో బోడసాని పెద్దగంగన్న కుమారుడు వెంకట సుబ్బయ్య, అతని కొడుకులు మైఖేల్ మదన కామరాజు, గంగయ్య, హత్యకు గురైన పెద్ద గంగన్న కుమార్తె వెంకట సుధావతి, ఆమెకు ఉన్న ఇద్దరు కుమార్తెలు ఒకే ఇంటిలో నివసిస్తూ ఉన్నారు. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే వెంకటసుబ్బయ్య భార్య మృతి చెందింది. దీంతో వెంకటసుబ్బయ్యతో పాటు వారి కుమారులు పెద్ద గంగన్న వద్దనే ఉన్నారు. అలాగే పెద్దగంగన్న కుమార్తె వెంకట సుధావతిని వేముల మండలం చాగలేరు గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించగా ఆమె భర్త వెంకటరమణ 14 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆమె కూడా తన కుమార్తెలైన ప్రియాంక, శిల్పలతో కలిసి తండ్రి పెద్ద గంగన్న వద్దనే ఉన్నారు. ఇదిలా ఉండగా పెద్ద గంగన్నకు వెంకట సుబ్బయ్య, వెంకట కృష్ణయ్య, వెంకట సుబ్బయ్య అనే కుమారులు ఉన్నారు. ఐదు సంవత్సరాల క్రితం కుమారులకు భాగపరిష్కారాలు చేశాడు. జీవనం కోసం గంగన్న, ఆయన భార్య పుల్లమ్మకు చెరొక ఎకరా పొలం ఉంచుకున్నాడు. అంతేకాకుండా మరో రూ. లక్ష కూడా నగదు ఉందని మనవడు మైఖేల్ మదన కామరాజు భావించాడు. రెండేళ్ల క్రితం పెద్ద మనవడు గంగయ్య తాత వద్దనే ఉండగా, మైఖేల్ మదనకామరాజు మాత్రం బయటికి వచ్చి వేరుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో హత్యకు గురైన పెద్ద గంగన్న కుమార్తె వెంకట సుధావతికి సంబంధించిన కుమార్తెల పెళ్లిళ్లకు డబ్బులు ఇస్తాడేమోనని, అలాగే భూమి కూడా వారికే రాయించి ఇస్తాడన్న అనుమానంతో శుక్రవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఇంటిలో అందరూ గాఢనిద్రలో ఉన్న సమయంలో మనవడు మైఖేల్ మదన కామరాజు కట్టె తీసుకుని తాత తలపై చావబాది పరారయ్యాడు. దీంతో పెద్ద గంగన్న రెండవ కుమారుడు వెంకట కృష్ణయ్య తండ్రిని అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తీసుకెళ్లాడు. అక్కడ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తీసుకు వెళుతుండగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు వేంపల్లె పోలీసులు మైఖేల్ మదనకామరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల 'పచ్చ'పాతం

- ఏడాది దాటినా ఇంకా దర్యాప్తు దశలోనే
- అధికార పార్టీ నేతలు కావడమే కారణం..
- న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు

బద్వేలు: సామాన్యుడిపై కేసు నమోదైతే అతన్ని పట్టుకునే వరకు పోలీసులు నిద్రపోరు. కానీ అదే పోలీసులు అధికార పార్టీ నేతల విషయంలో మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. బద్వేలు ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలపై కేసు నమోదై ఏడాదవుతున్నా ఇప్పటి వరకు పోలీసులు అటువైపు చూడకపోవడంపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. బద్వేలు సమీపంలోని బాకరావుపేటకు చెందిన జయచంద్రారెడ్డి గత ఏడాది జరిగిన మార్కెట్ యార్డు గోదాం నిర్మాణం, పుట్టాయపల్లె సమీపంలో జరిగిన నీరు–చెట్టు పనులపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆగ్రహించిన బయనపల్లెకు చెందిన టీడీపీ నేత సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, టీడీపీ ఎంపీటీసీ భర్తలతో పాటు సుమారు 20 మంది రిక్షా కాలనీలో ఉంటున్న బాధితుడి ఇంటిమీద దాడి చేశారు. దాడి చేసి కొట్టడమే కాకుండా ఆటోలో కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. కొంతమంది స్థానికులు అడ్డుకోవడంతో వారు వదిలి వేశారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నీరుపారుదల శాఖ డీఈఈ రమణారెడ్డి, అమర్‌నాథరెడ్డిల ప్రోద్బలంతోనే తనపై టీడీపీ నేతలు దాడి చేసి కిడ్నాప్ చేసేందుకు యత్నించారని బాధితుడు గత ఏడాది జూన్ 16న ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఏ–4గాను, డీఈఈ రమణారెడ్డి ఏ–6గాను ఉన్నారు. అదే సమయంలో బాధితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా దాఖలైంది. దీనికి సంబంధించి బాధితుడు జయచంద్రారెడ్డిని ఈ ఏడాది మార్చి 30 అరెస్టు చేయగా ఆయన ఏప్రిల్ 18న బెయిల్ పొందాడు. తనపై తప్పుడు కేసు పెట్టినా తనను అరెస్టు చేసిన పోలీసులు, తనపై దాడి చేసి, కిడ్నాప్‌నకు ప్రయత్నించిన టీడీపీ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయాడు. అధికార పార్టీ నేతలు కావడంతోనే పోలీసులు పట్టించుకోవడం లేదంటున్నాడు. దీనిపై మైదుకూరు డీఎస్పీ బీఆర్ శ్రీనివాసులును వివరణ కోరగా ఈ కేసు దర్యాప్తులో ఉందని చెప్పారు.

పాపం.. పసిపాప..!

- రిమ్స్ ఎస్ఎన్‌సీయూలో గుర్తుతెలియని చిన్నారి


రిమ్స్ ఎస్ఎన్‌సీయూ వార్డులో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని పసికందు

కడప అర్బన్ : కడప రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో ఓ గుర్తుతెలియని పసికందు రెండు రోజులుగా చికిత్స పొందుతోంది. దేవుని కడప సమీపంలోని ముళ్ల పొదల్లో రెండు రోజుల క్రితం పొత్తిళ్లతో సహా పడేసిన చిన్నారిని స్థానికులు ఐసీడిఎస్ వారి ద్వారా ఈనెల 18న కడప రిమ్స్‌లో చిన్న పిల్లల వార్డులో చేర్పించారు. రిమ్స్‌లో ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ, చిన్నపిల్లల వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఎస్ఎన్‌సీయూ వార్డులో పసికందు ఉంది. నెలలు పూర్తి కాకుండానే ప్రసవించడం వలన బలహీనంగా కనపడుతోందని, వైద్య సహాయం అందగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్ఎంఓ వెల్లడించారు.

పత్తా లేని ఐసీడీఎస్ సిబ్బంది – భద్రత అంతంత మాత్రమే

ఈ పసికందు వద్ద నిరంతరం ఐసీడీఎస్‌కు సంబంధించిన కేర్ టేకర్ ఒకరు విధులు నిర్వర్తించాల్సి ఉంది. అయితే ఎవరూ లేకపోవడం వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది. పసికందును స్థానిక ప్రజలు అప్పగించిన తర్వాత ఐసీడీఎస్ వారు పేరుకు మాత్రం చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పసికందు ముళ్ల పొదల్లోకి ఎలా చేరింది? అనే సందేహానికి సమాధానం ఇంతవరకు లభించలేదు.

సీసీ కెమెరాలు లేకపోవడంతో లోపించిన నిఘా

కడప రిమ్స్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అయినప్పటికీ ఇప్పటి వరకు వాటి గురించి పట్టించుకోక పోవడం గమనార్హం. రిమ్స్ అధికారులు మాత్రం సీసీ కెమెరాల ఏర్పాటుకు బడ్జెట్ మంజూరైందని చెబుతున్నారే కాని ఇప్పటి వరకు కార్య రూపం దాల్చలేదు. గతంలో ఓ మహిళ పసికందును ఎస్ఎన్‌సీయూ వార్డులో చేర్చి తన దారిన తాను వెళ్లి పోయింది. రెండేళ్ల క్రితం జరిగిన ఈ సంఘటనలో ఇప్పటికీ ఆ బిడ్డ తల్లిని గుర్తించిన దాఖలాలు లేవు. రిమ్స్ ఆసుపత్రి ఆవరణంలో ఓ పసికందుకు సంబంధించిన శరీర భాగాలను కుక్క నోటితో కరచుకుని తీసుకుని వెళ్లి పోయింది. అప్పటి నుంచి భద్రతా సిబ్బంది సంఖ్యను పెంచారే కానీ, సీసీ కెమెరాల ఏర్పాటు మాత్రం చేయలేక పోయారు.

తమిళ కూలీలకు రిమాండ్


పట్టుబడిన తమిళ కూలీలు, ఎర్రచందనం దుంగలతో అటవీ అధికారులు

సిద్దవటం: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తమిళనాడుకు చెందిన ముగ్గురు తమిళ కూలీలకు మండల మెజిస్ట్రేట్ మహబూబ్‌చాంద్ రిమాండుకు ఆదేశించారని డిప్యూటీ రేంజర్ పరుశురామ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు సిద్దవటం బీటులోని ఉప్పుగుంతల అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టామన్నారు. అక్కడ కొందరు వ్యక్తులు ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణాకు సిద్ధమవుతుండగా వారిపై దాడులు జరిపి ముగ్గురిని అదుపులోకి తీసుకొన్నామన్నారు. మరి కొందరు పరారయ్యారన్నారు. వారి వద్ద నుంచి 16 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని అటవీ శాఖ కార్యాలయానికి తరలించామన్నారు. పట్టుబడిన వారిని విచారించగా తమిళనాడు రాష్ట్రం విల్లుపురం జిల్లా, విలువిత్తి గ్రామానికి చెందిన విజయ్‌కుమార్, రామన్ మణి, ఒడుంబలై రవి అని తెలిసిందన్నారు. వీరిపై కేసు నమోదు చేసి సిద్దవటం రెవెన్యూ కార్యాలయంలోని మండల మెజిస్ట్రేట్ మహబూబ్‌చాంద్ వద్ద హాజరు పరిచామన్నారు. ఆమె వారిని రిమాండుకు ఆదేశించారన్నారు.

• మద్యం లారీ బోల్తా

రూ. 7.40 లక్షల మద్యం నేలపాలు


బోల్తాపడిన లారీ (ఇన్‌సెట్) చెల్లాచెదురుగా పడిన మద్యం బాటిళ్లు

పోరుమామిళ్ల: కడప నుంచి పోరుమామిళ్లకు వస్తున్న మినీ మద్యం లారీ శనివారం రాత్రి 8 గంటల సమయంలో బోల్తా పడింది. పట్టణానికి సమీపంలోని సగిలేరు ప్రాజెక్టు సమీపంలో వాహనం బోల్తా పడింది. ఘటనలో వాహనంలోని 80 శాతం మద్యం సీసాలు పూర్తిగా పగిలిపోయాయి. సుమారు రూ.7.40 లక్షలు విలువ చేసే మద్యం నేలపాలైనట్లు తెలుస్తోంది. పోరుమామిళ్లకు చెందిన మురళి అనే మద్యం షాపు యజమానికి కడప నుంచి మద్యం తరలిస్తున్నట్లు సమాచారం.

బెల్ట్ షాపు నిర్వాహకుడు అరెస్ట్

- ఆటో, 70 మద్యం సీసాలు స్వాధీనం


నిందితుడు, మద్యం బాటిళ్లతో ఎక్సైజ్ అధికారులు

ప్రొద్దుటూరు క్రైం : రాజుపాళెం మండంలోని తొండలదిన్నె రహదారిలో బికారిసాబ్‌గారి గౌస్‌పీర్ అనే బెల్ట్‌షాపు నిర్వాహకుడిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ స్క్వాడ్ ఎస్ఐ మహేంద్ర తెలిపారు. రాజుపాళెం నుంచి వెలవలి గ్రామానికి మద్యం బాటిళ్లను తరలిస్తున్నారని సమాచారం రావడంతో ప్రొద్దుటూరు స్క్వాడ్ సీఐ రామ్మోహన్ ఆదేశాల మేరకు శనివారం దాడులు నిర్వహించారు. దాడిలో గౌస్‌పీర్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 70 మద్యం సీసాలు, ఆటోను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడ్ని రిమాండుకు పంపిస్తున్నామన్నారు. దాడిలో హెడ్ కానిస్టేబుల్ రాజారామమోహనరెడ్డి, కానిస్టేబుళ్లు ఎంజీ మోహన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, కుళ్లాయప్ప, హృషికేశవరెడ్డిలు పాల్గొన్నారు. బెల్ట్‌షాపులపై నిరంతరం దాడులు కొనసాగుతాయని సీఐ తెలిపారు. డబ్బుకు ఆశ పడి అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని ఆయన సూచించారు.

రైల్వేకోడూరులో...

బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ శివ సాగర్ తెలిపారు. ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లె క్రాస్ వద్ద మద్యం అమ్ముతున్న చిట్వేలి మండలం కేఎస్ అగ్రహారానికి చెందిన నాగూరు నరసింహులును అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐలు జహీర్ అహ్మద్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

- నీరు–చెట్టు పనులు చేస్తుండగా ఘటన
- గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన వైనం


గాయపడిన మల్లికార్జున

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని దప్పేపల్లె కస్పాకు చెందిన మల్లికార్జున అనే వ్యక్తికి విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు దప్పేపల్లె గ్రామంలో కొంత మంది టీడీపీ నాయకులు నీరు–చెట్టు పథకం కింద చేపట్టిన పనులకు కొలతలు వేసేందుకు సంబంధిత శాఖకు చెందిన అధికారులు రావడంతో మల్లికార్జునను కూలి పనికి పిలిచారు. పనుల వద్దకు వెళ్లిన అతను కొలతలు వేసే ఇనుప రాడ్‌ను పైకి లేపే క్రమంలో 11 కేవీ విద్యుత్ తీగలు తగులుకొని విద్యుదాఘాతానికి గురయ్యాడు. మల్లికార్జున శరీరం మొత్తం కాలిపోగా సంబంధిత శాఖ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. టీడీపీ నాయకులు గాయపడిన వ్యక్తిని ప్రైవేటు వాహనంలో రాయచోటి ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. గాయపడిన వ్యక్తి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం.

భవిష్యం



మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఇంజినీరింగ్‌ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

పులివెందుల రూరల్‌ :

ఇంజినీరింగ్‌ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్‌ కళాశాల ప్రిన్సిపల్‌ గోవిందరాజులు అన్నారు. శనివారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్‌ కళాశాలలో మెదటి సంవత్సరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్‌ విద్యలో చదువుతోపాటి పరిశోధనలలో రాణించాలన్నారు. తరగతిలోని విద్యతో పాటి ప్రాక్టికల్‌ మేధస్సు ఎంతో అవసరం అన్నారు. కళాశాల ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రముఖ కంపెనీలు క్యాంపస్‌ ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. కళశాలలో విద్యతోపాటి క్రీడలు, ఆధునిక లైబరీ అందుబాటులో ఉందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రాణించాలని ఆయన కోరారు. కళాశాల వైస్‌ ప్రిన్సిపల్‌ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, వారి ప్రవర్తనపై తల్లితండ్రులు ఎప్పటికప్పుడు వాకబు చేస్తుండాలన్నారు. కార్యక్రమంలో కళశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన విద్యార్థులు తదితరులు (ఇన్‌సెట్‌) మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్‌ గోవిందరాజులు

నేడు నగరంలో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : నగర పరిధిలోని మున్సిపల్‌ మైదానంలోని రాజరాజేశ్వరి ఆలయ కల్యాణ మంటపంలో ఆదివారం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ధన్వంతరి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు కుమార్‌, శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు తమ పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 8885415609, 9347123082 అనే నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు సిలంబం జిల్లాస్థాయి ఎంపికలు

కడప స్పోర్ట్స్‌ : కడప నగరం శంకరాపురంలోని మదర్‌ ఇండియా పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి సిలంబం ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సిలంబం అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు రెడ్డి బాబు, కోచ్‌ వెంకటేష్‌ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌జూనియర్‌, జూనియర్‌, సీనియర్‌ విభాగాల్లో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు వయోధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

23న కేంద్ర ప్రభుత్వ విధానాలపై సదస్సు



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్‌ తెలిపారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం విడనాడి వారి సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ మహిళా రిజర్వేషన్‌ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా మహిళా లోకాన్ని నిరాశపరచడం బాధకరమన్నారు. స్వామినాథన్‌ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలన్నారు. పశు విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన అంక్షలను ఎత్తి వేయాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై జరిగే సదస్సులో అందరూ పాల్గొన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాపిరెడ్డి, సావంత్‌ సుధాకర్‌. ఫరూక్‌ పాల్గొన్నారు.

పిరమిడ్‌ సొసైటీ ఆధ్వర్యంలో యోగా, ధ్యాన శిక్షణ

కడప కల్చరల్‌ : కడప ,నగరం కేఆర్‌ఆర్‌ఎం పాఠశాలలో ది కడప పిరమిడ్‌ సొసైటీ యోగాచార్యులు శేషారెడ్డి యోగా, ధ్యానాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు యోగా ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా శేషారెడ్డి విద్యార్థులతో సూర్య నమస్కారాలు, యోగా, ధ్యాన ప్రక్రియలు సాధనచేయించారు. యోగా నేటి పర్యావరణ కాలుష్యం కారణంగా వస్తున్న పలు ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిమ్స్‌ మెడిసిన్‌ విభాగంలో ‘కేస్‌ డిస్కషన్స్‌’



కేస్‌ డిస్కషన్స్‌ను పరిశీలస్తున్న డాక్టర్‌ సురేశ్వరరెడ్డి

కడప అర్బన్‌ : కడప నగర శివార్లలోని రిమ్స్‌ ఆవరణంలో అమర రిమ్స్‌కాన్‌–2017 సదస్సులో భాగంగా శనివారం ఆడిటోరియంలో జనరల్‌ మెడిసిన్‌ విభాగంలో 11 అంశాలతో కూడిన కేస్‌ డిస్కషన్స్‌ను నిర్వహించారు. ఈ అంశాలకు సంబంధించిన విభాగాల్లో వివిధ మెడికల్‌ కళాశాలలకు చెందిన వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. జనరల్‌ మెడిసిన్‌ వైద్య నిపుణులు డాక్టర్‌ ఎం. సురేశ్వరరెడ్డి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

సెన్సార్‌బోర్డు మెంబరుగా మధుసూదనబాబు



ప్రొద్దుటూరు కల్చరల్‌: స్థానిక రాయలసీమ వ్యాయామ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్‌ పంజగల మధుసూదనబాబు సెంట్రల్‌బోర్డు ఆఫ్‌ ఫిల్మ్‌ సర్టిఫికేట్‌ అడ్వైజరి కౌన్సిల్‌ ప్యానెల్‌ మెంబరుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సీబీఎఫ్‌సీ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేరును సిఫార్సు చేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఓఎస్‌డీ సత్యకుమార్‌, సంస్కృతి స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌సీపీఈ కళాశాల మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి, ప్రిన్సిపల్‌ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి రామసుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు. సినిమాల్లో అశ్లీలత లేకుండా యువతకు కర్తవ్య బోధన చేసి దేశ భక్తిని పెంపొందించే చిత్రాలు తీసుకువచ్చి సమాజానికి మేలు చేయాలని వారు కోరారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు, రూ.100 గదులు – ఖాళీ లేవు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు: సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్‌, నికోబార్‌ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్‌, తూర్పు గుజరాత్‌, ఉత్తరాఖండ్‌, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్‌, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

వైఎస్‌ఆర్‌ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
31.2°/24.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్‌	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్‌	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్‌	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్‌	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్‌	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్‌	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్‌	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్‌ బులెటిన్‌

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్‌ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్‌ లైవ్‌ షో
ఉ.09.00 రీజనల్‌ న్యూస్‌
ఉ.09.30 జ్యాక్‌ బాక్స్‌
ఉ.10.00 సాక్షి న్యూస్‌
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్‌ స్పైస్‌
మ.02.30 కెరీర్‌ ప్లస్‌
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్‌ న్యూస్‌
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్‌ స్టార్‌ సూపర్‌ స్టార్‌
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్‌ 360
రా.10.30 సదరన్‌ స్పైస్‌

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్‌
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్‌
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్‌ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్‌ స్టోరీ
మ.03.05 బిగ్‌ హీరో 6
సా.07.15 మోడరన్‌ టైమ్స్‌
రా.09.00 యాంట్‌-మ్యాన్‌



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్‌ హీరోస్‌
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్‌
సా.06.17 ద డార్క్‌ నైట్‌
రా.09.00 పాన్‌



స్టార్‌ మూవీస్‌
ఉ.06.15 బ్యాటిల్‌ ఎర్త్‌
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్‌
మ.01.57 మేజ్‌ రన్నర్‌
సా.04.36 హోమ్‌ అలోన్‌ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్‌



మా మూవీస్‌
ఉ.07.00 బిగ్‌బాస్‌ మారథాన్‌
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్‌



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్‌ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్‌ జాట్‌
మ.01.37 హమ్‌ ఆప్‌కే హై కౌన్‌
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్‌
రా.09.00 సింగ్‌ ఈజ్‌ బ్లింగ్‌

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982

❖ పాలకొండ్రాయునికి ఘనంగా శ్రావణ మాస పూజలు





మెట్లపై పాలు ధారగా పోస్తూ కొండపైకి వెళుతున్న భక్తులు



విశేష అలంకారంలో అమ్మవారు

నగర శివార్లలోని పాలకొండలోని శ్రీ పాలకొండ్రాయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో పాలకొండ భక్తులతో సందడిగా మారింది. ఉదయం మూలమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకారం చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో లక్ష్మీనారాయణ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఈఓ శ్రీధర్, చైర్మన్ బాల ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరానికి చెందిన చెన్నంశెట్టి మురళి అన్నదానం చేశారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడంతో భక్తులు సాయంత్రం వరకు తమ కుటుంబ సభ్యులతో గడిపారు.

బాలాజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

స్థానిక ఇందిరానగర్‌కు చెందిన బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏటూరి రామ చంద్రారెడ్డి కొండ పాదం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగర కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

– కడప కల్చరల్

రాష్ట్రపతి పతకం పొందడం అభినందనీయం



కమాండెంట్ రాజా కిశోర్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మన్నూరు అక్బర్

కడప సెవెన్‌రోడ్స్ : 11వ బెటాలియన్ కమాండెంట్ రాజా కిశోర్ బాబు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాన్ని పొందడం జిల్లా పోలీసుశాఖకు గర్వకారణమని దూదేకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మన్నూరు అక్బర్ పేర్కొన్నారు. బెటాలియన్ కమాండెంట్ రాజా కిశోర్‌బాబును శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పతకాలను సాధించి పోలీసులకు ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసి అక్కడి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇమామ్, ఆర్ హుసేన్, సుభాన్‌బాషా, నవనీశ్వర్, రంతుల్లా, ఖాదరయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్బేజ్ కాంపాక్టర్స్ కార్పొరేషన్‌కు అప్పగింత



కాంపాక్టర్‌ను పరిశీలించిన కమిషనర్ తదితరులు

కడప కార్పొరేషన్: స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి తెచ్చిన మూడు గార్బేజ్ కాంపాక్టర్స్‌ను కడప నగరపాలక సంస్థ స్వాధీనం చేసుకొంది. వీటిని కమిషనర్ పీ చంద్రమౌళీశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించి, అవి పనిచేసే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తను కంప్రెస్ చేసి డంపింగ్ యార్డుకు తరలించడం వీటి ప్రత్యేకత అని పేర్కొన్నారు. 5 ట్రాక్టర్ల చెత్తను ఇది కంప్రెస్ చేసి తీసుకెళ్తుందన్నారు. దీనివల్ల చెత్తను రవాణా చేయడం సులువు అవుతుందన్నారు. ప్రస్తుతం మూడు కంపాక్టర్స్ వచ్చాయని, వీటి విలువ ఒక్కొక్కటి రూ.45లక్షలు ఉంటుందన్నారు. త్వరలో 1,100 లీటర్లు, 500లీటర్ల డంపర్ బిన్స్ రానున్నాయని ఆయన వివరించారు. ఈ యంత్రాల ద్వారా నగరాన్ని పరిశుభ్రమైన, చెత్త రహితంగా తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌కుమార్, శానిటరీ సూపర్ వైజర్ భరత్‌కుమార్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్స్‌కు అభినందన



ఎన్‌సీసీ కేడెట్స్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా. ఎన్ సుబ్బనరసయ్య

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్స్ ఇటీవల నిర్వహించిన సీఏటీసీ క్యాంపులో చక్కటి ప్రతిభ కనబరచడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్ సుబ్బనరసయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్స్ ప్రతాప్, వినోద్ సాంస్కృతిక కార్యక్రమాల్లో రజత పతకం, చిన్నబాబయ్య కూచిపూడిలో స్వర్ణపతకం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 7 నుంచి 16 వరకు తిరుపతిలో నిర్వహించిన కంబైన్డ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో వీరి ప్రదర్శనకు బహుమతులు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం రవికుమార్, ఎన్‌సీసీ అధికారి డా. నీలయ్య, మహేష్, అధ్యాపకులు శ్రీనివాసులు, గుర్రప్ప, రెడ్డిబాషా తదితరులు పాల్గొన్నారు.

డెంగీతో విద్యార్థిని మృతి


ఎరువ మాధవి మృతదేహం

జమ్మలమడుగు : డెంగీ జ్వరంతో ఇంటర్మీడియట్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన వైఎస్సార్ జిల్లా పెద్దముడియం మండలం పెద్దపసుపల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెంకటరాముడు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె ఏరువ మాధవి(16) జమ్మలమడుగు పట్టణంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోంది. కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వచ్చింది. రక్తకణాలు తగ్గిపోయాయని వైద్యుడు చెప్పడంతో నరసింహారెడ్డి అనే విద్యార్థి మాధవికి రక్తదానం చేశాడు. అయినప్పటికీ ఆమె పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే కర్నూలుకు తరలించారు. రెండు రోజుల నుంచి కర్నూలు లో చికిత్స పొందుతూ మృతి చెందింది. మాధవి మృతదేహాన్ని శనివారం ఉదయం స్వగ్రామమైన పెద్దపసుపలకు తీసుకొచ్చారు.

భైరవేశ్వరాలయం హుండీ లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, చైర్మన్

వేముల : జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన భైరవేశ్వరాలయంలోని హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కింపును దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు. మండలంలోని నల్లచెరువుపల్లె గ్రామ సమీపంలోని మోపూరు కొండపై వెలసిన శ్రీభైరవేశ్వర స్వామి ఆలయంలో జులై, ఆగస్టుకు సంబంధించి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. రెండు నెలలకుగాను రూ.78,354 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ రమణమ్మ, ఈఓ రమణ, ఆలయ కమిటీ చైర్మన్ ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలు


బండలాగుతున్న సేద్యపు ఎద్దులు

వేముల : మండలంలోని మబ్బుచింతలపల్లె గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన ఎద్దులకు మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. పోటీలకు జిల్లానుంచే కాక అనంతపురం జిల్లా నుంచి కూడా సేద్యపు ఎద్దులు పాల్గొన్నాయి. 21 జతల సేద్యపు ఎద్దులు పాల్గొనగా 6 జతల ఎద్దులకు బహుమతులను అందించారు. వీరపునాయుని మండలం అనిమెల గ్రామానికి చెందిన చిట్టిబోయిన రమణ ఎద్దులు 1,290 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అనంతపురం జిల్లా ఏలేరు గ్రామానికి చెందిన శివయ్య ఎద్దులు 1,070 అడుగులు లాగి ద్వితీయ స్థానంలోనూ, అదే జిల్లా నార్పల మండలం దిగుమర్రి గ్రామానికి చెందిన శివారెడ్డి ఎద్దులు 1,059 అడుగులు, అలాగే పెద్దమర్రి మండలం వెంకట్రాంపల్లెకు చెందిన బొగ్గల సుబ్బారెడ్డి ఎద్దులు 837 అడుగులు, వేంపల్లె మండలం తాటిమాకులపల్లెకు చెందిన రామిరెడ్డి ఎద్దులు 802 అడుగులు, ముదిగుబ్బ మండలం మద్దెన్నగారి పల్లెకు చెందిన శ్రీనివాసులు ఎద్దులు 800 అడుగులు, తాడిమర్రి మండలం నాయిని పల్లెకు చెందిన గంగాధర్ ఎద్దులు 771అడుగులు, వేల్పుల గ్రామానికి చెందిన రామాంజనేయరెడ్డి ఎద్దులు 665 అడుగులు లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. వీరికి మొదటి బహుమతిగా రూ.15,000, రెండవ బహుమతి రూ10,116, మూడవ బహుమతి రూ.8,116, నాల్గవ బహుమతిగా రూ.5వేలు, ఐదవ బహుమతిగా రూ.3,116, ఆరవ బహుమతి రూ.2,116 అందించారు.

కూలీల ఆకలి బాధలు పట్టవా?

- పనులు చేసినా దక్కని వేతనం
- పెరిగిపోతున్న కూలీల బకాయిలు
- 21 నుంచి కేంద్ర బృందాల పరిశీలన



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు, కాశినాయనలోని ఉపాధి కార్యాలయంలో రికార్డులు సరి చూస్తున్న సిబ్బంది

అసలే కరువు పరిస్థితులు. జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిపోవడంతో రైతులు, కూలీలకు పనులు కరవయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో పేదలను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం వారిని ఎంతమాత్రం ఆదుకోవడం లేదు. పనులు చేసినా నెలల తరబడి వేతనం అందక ఆకలి కేకలు పెడుతున్నారు. దీనంతటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను టీడీపీ కార్యకర్తలకు దోచిపెట్టేందుకు చేపట్టిన నీరు–చెట్టు, చంద్రన్నబాటకు ఖర్చు చేశారు. దీంతో పేదల భృతికి ఇవ్వాల్సిన వేతనాలను మాత్రం బకాయిలు పెట్టడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

బద్వేలు:

రాష్ట్రంలో గత రెండున్నర నెలలుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నా బకాయిలు మాత్రం లేవు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రూ.591 కోట్ల బకాయిలు ఉన్నాయి. కడప జిల్లాలో 4,60.245 మంది కూలీలకు రెండు నెలలకు పైగా బకాయిలు అందలేదు. ఇవి ప్రస్తుతం రూ.35,18,50,284 ఉన్నాయి. వేతనాలను అందించాలని వేడుకుంటున్నా అధికారులు మాత్రం రేపు, మాపంటూ కట్టుకథలు చెబుతున్నారు. కేంద్రం నిధులు అందిస్తేనే కూలీలకు బకాయిలు అందుతాయి.

సిబ్బందిపై ఒత్తిడి:

నిధులు విడుదల కాకపోవడం, ఆడిట్ వివరాలు సమర్పించకపోవడంతో కేంద్ర అధికారులు పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో స్థానిక సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగింది. ఇప్పటికే గత రెండు వారాలుగా వారు సెలవులు లేకుండా కార్యాలయాల్లోనే ఉంటూ రికార్డులు సిద్ధం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రబృందాలు ఎక్కడ పరిశీలిస్తాయనే విషయం వెల్లడి చేయలేదు. మండలాల వారీగా ఎనిమిది రకాల రికార్డులు సిద్ధం చేస్తున్నారు.

పరిశీలించాకనే నిధులు విడుదల:

కేంద్రం ఈ ఏడాది రాష్ట్రానికిగాను మొదటి త్రైమాసిక బడ్జెట్‌గా దాదాపు రూ.3500 కోట్లు అందజేసింది. ఈ నిధులను ప్రభుత్వం అవసరాలను బట్టి జిల్లాలకు కేటాయించింది. జిల్లాలో ఖర్చు చేసిన నిధుల ఆడిట్‌ను కేంద్రానికి సమర్పించాలి. అప్పుడే రెండో త్రైమాసిక నిధులు అందజేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రానికి చెందిన నాలుగు బృందాలు రాష్ట్రంలో పర్యటించనున్నాయి. ఈ నాలుగు బృందాల పరిశీలించిన తరువాత వారు సమర్పించే నివేదికను బట్టి నిధులు విడుదల చేసే అవకాశముంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఈ బృందం రాష్ట్రంలోని ఆయా జిల్లాలో పర్యటించనున్నాయి.

నీరు–చెట్టు పనులతోనే...!

వచ్చిన నిధులలో అధికశాతాన్ని రాష్ట్రప్రభుత్వం నీరు–చెట్టు పనులకు కేటాయించింది. రూ.10 లక్షల వరకు నామినేషన్‌పై ఇచ్చే ఈ పనులు నాసిరకంగా చేసి టీడీపీ నేతలు దోపిడి చేస్తున్నారు. ఈ పనులను చేస్తున్న వారు టీడీపీ నేతలు, కార్యకర్తలే అన్నది బహిరంగ రహస్యం. వారికి మాత్రం పని పూర్తయిన వెంటనే బిల్లులు అందజేస్తున్న ప్రభుత్వం సామాన్య కూలిల బాధలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్రం నిధులు విడుదల చేసిన తరువాత నీరు–చెట్టు బిల్లులు అందజేసి ఉంటే పేదలకు తిప్పలు తప్పేవి. దీంతోపాటు చంద్రన్నబాట కార్యక్రమానికి కూడా ఉపాధి నిధులను ఉపయోగిస్తున్నారు. దీంతో మొదట త్రైమాసిక నిధులలో అధిక శాతం టీడీపీ నేతల పనులకే వినియోగించాల్సి వచ్చింది. వీటిని రాష్ట్ర ప్రభుత్వం మొదటనే గుర్తించలేకపోవడంతో పేదలకు పొట్టతిప్పలు తప్పడం లేదు. దీనిపై పీడీ విజయకుమార్‌ను వివరణ కోరగా కేంద్రం నిధులు ఇవ్వాలని ఇప్పటికే విన్నవించామన్నారు. కేంద్రబృందాల పరిశీలన పూర్తయిన వెంటనే నిధులు వస్తాయి. రాగానే కూలీల ఖాతాలకు జమచేస్తామన్నారు.

కృష్ణగీతా శ్రమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

ఏసీ శంకర్ బాలాజీ


మాట్లాడుతున్న ఏసీ శంకర్ బాలాజీ

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని శ్రీకృష్ణగీతాశ్రమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజి తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆశ్రమాన్ని స్వాధీనం చేసుకున్నామని, దాదాపు రూ.100 కోట్ల విలువచేసే ఆస్తులు ఉన్నాయన్నారు. వీటిని నిర్వహించడంలో అవకతవకలు, రికార్డులు సక్రమంగా లేకపోవడంతో కొంత భూమి అన్యాక్రాంతమైందన్నారు. ఈ ఆశ్రమం 383 సర్వేనంబరులో 4.68 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారన్నారు. 80 ఇళ్లు, షాపులు, ఐదు విద్యాసంస్థలు, 44.58 ఎకరాల స్థలం ఉన్నాయని తెలిపారు. దీనిలో 19 ఎకరాలు అన్యాక్రాంతమవగా 24 ఎకరాలు లీజ్‌కు ఇచ్చారని చెప్పారు. ఈ ఆశ్రమాన్ని మళయాళస్వామి శిష్యుడైన నామా ఎరుకలయ్య 1946లో తన గురువైన మళయాళస్వామి చేత ప్రారంభించారన్నారు 1982లో ఎండోమెంట్‌లో విలీనం చేసి ఆయనే ఫౌండర్ ట్రస్టీగా కొనసాగారని పేర్కొన్నారు. 1995లో చిత్తూరు జిల్లా ఏర్పేడులోని వ్యాస ఆశ్రమానికి అటాచ్ చేశారని, అప్పటి నుంచి ఆశ్రమ పరిపాలన బాధ్యతలను ఏర్పేడు ఆశ్రమమే చూసుకునేదన్నారు. 2002 వరకు నిర్వాహకులు అకౌంట్ ఆడ్రేషీ ఇచ్చారని, చట్టం ప్రకారం జమాఖర్చులు నివేదిక ఇవ్వకుండా సొంతానికి ఖర్చు చేస్తూ ఆస్తులు అన్యాక్రాంతం అవుతుండటంతో ఎరుకలయ్య గంగాధరానందగిరి స్వామికి పవర్ ఆఫ్ ఆటార్నీ ఇచ్చారని వివరించారు. ఇటీవల కాలంలో స్వామికి అనారోగ్యంతో ఉండటంతో కొందరు ప్రైవేటు వ్యక్తులు చేరి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేవాదాయశాఖ ఆదేశాల కమిషనర్ ఆదేశాల మేరకు ఆశ్రమానికి సంబంధించిన ఆస్తులు, జమా ఖర్చులు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, విద్యాసంస్థల ప్రిన్సిపళ్లతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు. కార్యక్రమంలో ఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రామచంద్రాచార్యులు, బాబు, రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

నేడు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ప్రొద్దుటూరు : స్థానిక దొరసానిపల్లెలోని శేగిరెడ్డి కాటిరెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ సభ్యులతోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 258 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ప్రతి బూత్‌కు పది మంది కమిటీ సభ్యులను నియమించామన్నారు. వీరందరూ తప్పక సమావేశానికి హాజరు కావాలని కోరారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్లీనరీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన రత్నాలాంటి 9 పథకాలను వచ్చే ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడతారన్నారు. ఈ పథకాలన్నింటినీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఎలా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందో ప్రజలకు సవివరంగా చెప్పాలనే ఉద్దేశంతో సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. సమావేశానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సలహాదారుడైన ప్రశాంత్‌కిశోర్ బృందం హాజరై సలహాలను, సూచనలను ఇస్తారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, 40వ వార్డు ఇన్‌చార్జి చింతా నరసింహులు పాల్గొన్నారు.

ఏటూరు రీసర్వేపై విచారణ

ఆర్అండ్ఆర్ స్పెషల్ కలెక్టర్ నాగేశ్వర్‌రావు

కొండాపురం : గండికోట ప్రాజెక్టులో ఏటూరు గ్రామం రీసర్వేలో పూర్తి ముంపునకు గురవుతుందని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించుకోగా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నట్లు ఆర్ అండ్ఆర్ ప్రత్యేక కలెక్టర్‌నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని ఏటూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో 366 ఇళ్లు ఉండగా అందులో 182 ఇళ్లకు పరిహారం ఇచ్చారు. మిగతా 186 ఇళ్లకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అజయ్‌కుమార్, సర్పంచ్ బింగి వెంకటమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

స్వచ్ఛ.. 'విశ్వ' విద్యాలయ..!



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

విద్యార్థుల భాగస్వామ్యంతో ముందుకు

జాతీయ సమైక్యత.. సామాజిక బాధ్యత... స్థానిక సమస్యల పట్ల స్పందించే తీరు.. నాయకత్వ లక్షణాలు గల యువతగా విద్యార్థులను జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) తీర్చిదిద్దుతోంది. విద్యాలయాల పరిసరాలను శుభ్రంగా ఉంచడం మొదలు రక్తదాన శిబిరాల నిర్వహణ.. పర్యావరణ పరిరక్షణ.. సామాజిక అంశాలైన బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, ఓటు విలువ తెలియజెప్పడం వంటి సామాజిక బాధ్యతలను భుజాన వేసుకుంటూ దేశభవిష్యత్తుకు పునాదులు వేస్తారు.. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సేవేమార్గంగా.. సమాజ హితమే వారి అభిమతంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ముందుకు సాగుతున్నారు. ఇటీవలే కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వశాఖ మార్గదర్శనంలో విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ పక్వాడా' పేరుతో స్వచ్ఛ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమాన్ని సైతం విజయవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని 9 ఎన్ఎస్ఎస్ యూనిట్లకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విశ్వవిద్యాలయాన్ని స్వచ్ఛ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని భుజాన వేసుకుని ముందుకు సాగుతున్నారు. – వైవీయూ

స్వచ్ఛభారత్ గొప్ప నినాదం..



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమైన లక్షణం. అదే విధంగా మనం చదువుకునే విద్యాలయాల్లో స్వచ్ఛ విద్యాలయ పేరుతో కార్యక్రమం నిర్వహించడం బాగుంది. ఇందులో భాగస్వామి కావడం సంతోషంగా ఉంది.

– శశికళ, పీజీ విద్యార్థిని, వైవీయూ

గ్రామీణుల్లో చైతన్యం కల్పించాం



ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యం చేశాం. విశ్వవిద్యాలయ చదువుతో పాటు సామాజిక అంశాల పట్ల అవగాహన పెరిగింది. అన్ని కార్యక్రమాల్లో నేను, నా స్నేహితులు ఉత్సాహంగా పాల్గొంటున్నాం.

– గిరిజ, పీజీ విద్యార్థిని, వైవీయూ

సేవచేసే అవకాశం లభించింది...



సమాజానికి, దేశానికి సేవచేసే అవకాశం ఎన్ఎస్ఎస్ ద్వారా లభించింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా మేం చదువుతున్న విద్యాలయాన్ని మేమే శుభ్రం చేసుకునే అవకాశం దక్కడం ఆనందంగా ఉంది. విశ్వవిద్యాలయంలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో మధ్యాహ్నం వరకు సేవలందిస్తున్నాం. – శ్రీవిద్య, పీజీ విద్యార్థిని, వైవీయూ

నిత్యం కొనసాగిస్తున్నాం



కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల విభాగం సూచనల మేరకు విశ్వవిద్యాలయాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు రోజువారీ కార్యక్రమాలను నిర్దేశించి అమలు చేశాం. ఈ ప్రక్రియ ఏదో ఒక్కరోజుకు పరిమితం కాకుండా నిత్యం కొనసాగిస్తున్నాం. విశ్వవిద్యాలయంలోని 9 ఎన్ఎస్ఎస్ యూనిట్లకు చెందిన వలంటీర్లు రోజుకో ప్రాంతంలో సేవలందిస్తున్నారు.

– ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వైవీయూ

కడప రైల్వే స్టేషన్‌లో శుభ్రత బాగుంది



కడప రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ మేనేజర్ కరమతుల్లా

కడప అర్బన్ : కడప రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రత బాగుందని రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ మేనేజర్ కరమతుల్లా అన్నారు. శనివారం కడప రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే స్వచ్ఛ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఈనెల 17 నుంచి 31 వరకు రైల్వే స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కడప రైల్వే స్టేషన్ శుభ్రతలో దేశవ్యాప్తంగా 162 స్థానంలో, జోనల్ స్థాయిలో 7వ స్థానంలో ర్యాంక్‌ను సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ ఎట్టయ్య, ఏడిఈఎన్ కడప స్టాన్లీ, ఏడిఎస్‌టీఈ కడప విజయకుమార్, ఏడిఎంఒ డాక్టర్ కె. శ్రీనివాస్, ఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ నాగ్‌నరామ్, కడప స్టేషన్ మేనేజర్ ఎస్ఎం నసీరుద్దీన్, చీఫ్ ట్రావెలింగ్ టికెట్ మేనేజర్ ఆనంద్ ప్రసాద్, చీఫ్ కమర్షియల్ మేనేజర్ మోహన్ దాస్, చీఫ్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ ఎం. నాగరాజులతో పాటు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు పల్లెనిద్ర చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప సెవెన్‌రోడ్స్ : అధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ బాబూరావునాయుడు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన మాట్లాడారు. ముందుగా గ్రామానికి వెళ్లి అక్కడి పరిస్థితులను గమనించాలన్నారు. తాగునీరు, వైద్యం, అంగన్‌వాడీ సేవలు తదితర అంశాలపై ప్రజలకున్న అవగాహనను పరిశీలించాలన్నారు. జిల్లాలో సుమారు 500 మంది అధికారులు ఉన్నారని, ఒక్కొక్కరు ఒక గ్రామానికి వెళ్లినా సరిపోతుందన్నారు. సీపీఓ తిప్పేస్వామి, ఆర్డీఓలు దేవేందర్ రెడ్డి, వీరబ్రహ్మయ్య, చిన్నరాముడు, వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్ నాయక్, డీపీఓ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

కడప సెవెన్‌రోడ్స్ : ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలను సమీక్షించారు. ఎస్సీ ఎస్టీ కేసులు 194 పెండింగ్‌లో ఉన్నాయని, విచారణ పూర్తి చేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శాంతిభద్రతలు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. చెన్నూరు మండలంలో చేపలు పట్టే యానాదులపై అక్రమంగా ఎర్రచందనం రవాణా కేసులు బనాయించారని కమిటీ సభ్యుడు శివారెడ్డి తెలిపారు. మైలవరం పోలీసుస్టేషన్ పరిధిలోని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బి.శ్రీనివాసులు మాట్లాడుతూ యానాదుల వాస్తవిక జనాభాను లెక్కించాలని కోరారు. వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన దాడి సంఘటనపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయకుండా పోలీసులు సాధారణ కేసు నమోదు చేశారని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ రాబోయే శనివారం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌పై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జేసీ–2 శివారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, ఆర్డీలు వీరబ్రహ్మయ్య,చిన్నరాముడు, దేవేందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి లలితాభాయి పాల్గొన్నారు.

వరిలో కాలిబాట..దిగుబడికి రాచబాట

కడప అగ్రికల్చర్ : వరిలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దిగుబడులు పెరుగుతాయని, తెగుళ్లు, పురుగులు నివారించుకోవడానికి వీలు ఉంటుందని కడప వ్యవసాయశాఖ ఏడీ నరసింహారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కడపలోని డివిజన్ కార్యాలయంలో క్షేత్రస్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ వరిలో పురుగులు, తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తాయని అన్నారు. కాలిబాటలు తూర్పు–పడమరలుగా తీసుకుంటే పురుగులు, తెగుళ్లు అంతగా ఆశించవని అన్నారు. దీనివల్ల కాండం తొలుచుపురుగు, దోమపోటు ఉధృతి తగ్గుతుందన్నారు. కేసీ కెనాల్‌కు ఆలస్యంగా నీరు వస్తేగనుక వరిలో ఎన్‌డీఎల్ఆర్–7,08, జగిత్యాల 1798, 384 రకాలను వేసుకోవాలన్నారు. మినుము పంట వేస్తే పల్లాకు తెగులు తట్టుకునే రకాలు టీబీజీ–104 రకం, జీబీజీ–1 ర కాలను మాత్రమే వేయాలని రైతులకు చెప్పాలన్నారు. ఈ సీజన్‌లో ఆత్మ తరపున 12 ప్రదర్శన క్షేత్రాలు, 10 రైతు శిక్షణా కార్యక్రమాలు, 1 పొలంబడి, 3 ఉచిత పశువైద్య శిబిరాలు చేపట్టనున్నామన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు, ఎంపీఈఓలు, ఆత్మపథక ఏటీఎం, బీటీఎంలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపించే వరకు పోరాడుతాం



దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న సుబ్బారెడ్డి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించే వరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఇలియాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ కోటిరెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న దీక్ష 44వ రోజుకు చేరింది. దీక్షాశిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీమ వాసి అయినా ఈ ప్రాంత అభివృద్ధి గురించి మరిచిపోయారన్నారు. చంద్రబాబు అమరావతిని, తిరుపతిని, కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధి చేనుకున్న మాకు అభ్యంతరం లేదని, కానీ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. పీపుల్స్ అగెనెస్ట్ నేత శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొండకు పాదయాత్ర

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ చేస్తున్న దీక్షలకు మద్దతుగా శనివారం రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ మహిళా సంఘం ఆధ్వర్యంలో పాలకొండలకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌సీపీ జిల్లా నాయకురాలు అనిత మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ దాదాపు 44 రోజుల నుంచి దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సీమ అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకురాలు లక్ష్మీదేవి, తస్లీమ్, తదితరులు పాల్గొన్నారు.

రిక్షా కార్మికుల నిజాయితీ

– చెత్తలో దొరికిన రూ.24వేల నగదును కమిషనర్‌కు అప్పగింత



సయ్యద్ సలీంకు నగదు అందిస్తున్న కమిషనర్

కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే రిక్షా కార్మికులు నిజాయితీని ప్రదర్శించారు. తమకు దొరికిన రూ.24వేల నగదును శనివారం కమీషనర్ పి.చంద్రమౌళీశ్వర్‌రెడ్డికి అందజేశారు. కమిషనర్ డబ్బు పోగొట్టుకున్న సయ్యద్ సలీంను పిలిపించి అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.100 దొరికితే జేబులో వేసుకొని పోయే ఈ రోజుల్లో రూ.24వేలను నిజాయితీగా అప్పగించిన రిక్షా కార్మికులు రంగనాయకులు, లలితలను అభినందించారు. వారు తమ కార్పొరేషన్‌లో పనిచేయడం లేదని, ఇంటింటా చెత్త సేకరించి రూ.20,రూ.30 తీసుకుంటూ ఉంటారన్నారు. అలాంటి వారిలో ఇంత నిజాయితీ ఉండటం అభినందనీయమని, దీనిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వినోద్‌కుమార్, జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుంకరి రవి, నగర కార్యదర్శి శ్రీరామ్, కార్మికులు పాల్గొన్నారు.

చవితి సంబరాలు దగ్గర పడ్డాయి. ఇప్పటికే వినాయకచవితి ఉత్సవాల నిర్వహణ కమిటీలు ఏర్పడ్డాయి. విగ్రహాల తయారీ కూడా ఊపందుకుంది. విగ్రహాల తయారీకి వాడే పీఓపీ, రసాయనాల వెనుక ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో విగ్రహాలు వద్దని, మట్టి విగ్రహాలే ముద్దని చెబుతున్నారు. ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత గుర్తెరిగి మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మట్టి ప్రతిమలకు జై కొడదాం...

ఆధ్యాత్మిక విశేషం..



వినాయక చవితి పండుగ సందర్భంగా భౌతికంగా చేసే పూజల వెనుక ఆధ్యాత్మిక విశేషాలు ఉన్నాయి. వినాయకుడిని మట్టితో చేసి చెరువు నీటిలో నిమజ్జనం చేస్తారు. మనిషిని దేవుడు మట్టితో చేశాడని, ఈ మనిషి ఎంత గొప్ప వాడినని విర్రవీగినా చివరికి ఆ మట్టిలోనే కలిసిపోక తప్పదన్న తత్వం ఈ పండుగ ద్వారా గ్రహించాల్సి ఉంటుంటి. ప్రకృతి పరంగా ఎప్పుడూ ఏ దేవుడికీ వాడని పూలను, గరికను, వెలగపండ్లను ఈ పండుగకు వాడతారు. సృష్టిలో ప్రతి చిన్న, పెద్ద మొక్కలు, పూలు చివరికి గడ్డి కూడా పనికొస్తుందని గ్రహించాల్సి ఉంటుంది. – విద్వాన్ సొట్టు సాంబమూర్తి, వేద పండితుడు, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త, కడప

సంప్రదాయం...



వినాయక చవితి ప్రకృతి సహజమైన పండుగ. విగ్రహాలను కూడా ప్రకృతి సహజమైన వస్తువులతోనే తయారు చేసుకోవాలి. భారీ విగ్రహాలను కూడా గోతం పట్టలు, చాక్ పౌడర్, చింతపిక్కల గుజ్జు, టెంకాయ పీచుల తో తయారు చేస్తున్నారు. పీఓపీ విగ్రహాలు పర్యావరణానికి హాని చేస్తాయి. అందులోని రసాయనాలతో ప్రమాదముంది. – ఎం.ప్రసాద్‌రెడ్డి, నిర్వాహకులు, పర్యావరణ మిత్ర సమూహం, కడప



మట్టి గణపతి


మనసా స్మర…

పీఓపీ విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు • మట్టి వినాయకుడికి జై కొడదాం

కడప కల్చరల్/బద్వేలు/ రాజంపేట టౌన్/ జమ్మలమడుగు రూరల్ :

పండుగ అంటే అందరికీ ఆనందమే! పండుగ సందర్భంగా సంతోషాలు ఆస్వాదించ వచ్చని, అందరూ కలిసి మెలిసి ఆనందంగా గడప వచ్చని భావిస్తారు. ముఖ్యంగా వినాయక చవితి పండుగ హడావుడే వేరు. అందరూ కలిసి ఆనందంగా..భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాల్సిన వినాయక చవితి పండుగ రానురాను పలు సమస్యలకు కారణమవుతోంది. 10 నుంచి 15 అడుగుల వినాయక విగ్రహాలను ఎక్కువ మంది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేస్తుండడంతో జల కాలుష్యం, తద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే మట్టి వినాయకుడి విగ్రహాలు వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

- వినాయక చవితిపండుగలో ఆకర్షణ, గొప్పతనం కోసం వీధి కూడళ్లలో పీఓపీతో తయారు చేసిన భారీ వినాయక విగ్రహాలను ఉపయోగిస్తున్నారు. పీఓపీలో పలు కాలుష్య కారకాలు ఉండడంతో నిమజ్జనం తర్వాత నీటి వనరులు ముఖ్యంగా చెరువులు కాలుష్య కాసారాలుగా మారిపోతున్నాయి.
- మన విగ్రహమే భారీగా ఉండాలని భావిస్తున్న వారంతా భారీ సైజులో పీఓపీ విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ నిమజ్జనం తర్వాత పరిణామాల గురించి ఆలోచించడం లేదు. ఎక్కువ ఎత్తు గల విగ్రహాలను నిమజ్జనం చేసినపుడు ఎక్కువ పీఓపీ ద్వారా ఎక్కువ స్థాయిలో రసాయనాలు నీటిలో కలుస్తాయి. ఇలా వందల కొద్ది విగ్రహాలను నిమజ్జనం చేసినపుడు ఆ నీళ్లు బాగా కలుషితమవుతాయి.



పీఓపీ, రసాయనిక రంగులు వాడిన ఇలాంటి విగ్రహాలు వద్దని నిపుణులు సూచిస్తున్నారు..

పీఓపీతో ప్రమాదం..




ఫ్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుడి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమైపోతుంది. విగ్రహాలకు వాడిన కెమికల్స్ నీటిలో కరిగి విషంగా మారిపోతుంది. ఆ నీటిని తాగిన వారికి ఊపిరితిత్తుల జబ్బులు, కడుపునొప్పి, ఎముకల్లో పటుత్వం కోల్పోవడం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. - డాక్టర్ రామేశ్వరుడు, సూపరింటెండెంట్, జమ్మలమడుగు

పీఓపీ కంటే రంగులు చాలా ప్రమాదం:



పీఓపీ కంటే విగ్రహాల తయారీలో వాడే రంగులు చాలా ప్రమాదకరం. నీటిలో పీఓపీ రసాయనాలు కలిస్తే వాటి ద్వారా దీర్ఘకాలంలో వ్యాధులు వస్తాయి. రంగులలో చాలా రకాల రసాయనాలు ఉంటాయి. వీటి ద్వారా చర్మవ్యాధులతో పాటు కిడ్నీ, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. - చిరంజీవరెడ్డి, వైద్యులు, కడప

ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:



పీఓపీ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను వాడాలి. రంగులు లేని బంకమట్టితో విగ్రహాలు వినియోగించడం ఉత్తమం. సహజ రంగులైన పసుపు, కుంకుమలతో విగ్రహాలను అలంకరించాలి. వీటితో ఎటువంటి హానీ లేకపోగా పర్యావరణ రక్షణ జరుగుతుంది. - డాక్టర్ సి.నాగేశ్వరరెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు, బద్వేలు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కంటి చూ…

నీళ్లలో పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చ… సమయంలో కళ్లలో నీరు పడితే కంటి … ప్రమాదముంటుంది. చర్మవ్యాధులు వచ్చ… జలరాసులు చనిపోతాయి. పీఓపీ విగ్ర… కలుషితమై తద్వారా పండే పంటలు దెబ్బ… ఒక్కరూ మట్టి విగ్రహాలనే కొలువుదీర్చా… - జీ.చక్రధర్‌రాజు, నేషనల్ గ్రీన్‌కోర్ జిల…




చిన్నారి సృజన..





ఎక్సైజ్‌శాఖ డెప్యూటీ కమిషనర్ ఏనుగుల చైతన్య మురళి కుమారుడు ఏనుగుల ఆదిత్య ధన్వి (కాన్షీరామ్) మట్టితో వినాయక విగ్రహాలు రూపొందించాడు. ఏడవ తరగతి చదువుతున్న ఈ బాలుడు 50కి పైగా మట్టి విగ్రహాలను తయారు చేసి స్థానిక ప్రముఖులకు విక్రయించాడు. అందరూ మట్టి వినాయకుడినే పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరాడు.
– కడప కల్చరల్



విభరాపురంలో మట్టి వినాయకుడి విగ్రహానికి మెరుగులు దిద్దుతున్న ఉత్తయ్య



వినాయక చవితి అంటే ఊరంతా సందడి..
వీధుల్లో విగ్రహాలు కొలువుదీర్చి పూజలు చేస్తారు..
చాలా మంది పీఓపీ ప్రతిమలను తెస్తారు..
నిపుణులు మట్టి బొమ్మలకే ప్రాధాన్యం ఇవ్వాలంటారు..
అతి కొద్ది మందే ఈ సూచన పాటిస్తారు..
ఆ కోవలో కమలాపురం మండలం
విభరాపురం వాసులు నిలుస్తున్నారు..
బంకమట్టితో గణనాథుడి
విగ్రహాన్ని తయారు చేసుకుంటున్నారు..
పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు..
ఆదర్శంగా నిలుస్తున్నారు..

మట్టి గణేషా నమో నమామి

...మి

విభరాపురం (కమలాపురం): ‘మా కాలనీలో రెండు వారాల ముందే వినాయక చవితి సంబరాలు ప్రారంభం అవుతాయి.. విగ్రహం కొనుక్కోవడంలో కంటే సొంతంగా తయారు చేసుకొని పండుగ చేసుకోవడంలో ఉన్న అనుభూతి.. ఆనందం వేరు’ అని కమలాపురం మండలంలోని విభరాపురం దళితవాడ కొత్తకాలనీకి చెందిన నివాసితులు ఉత్తయ్య, ప్రసాద్, బాలచెన్నయ్య తదితరులు అంటున్నారు.

● కొత్తకాలనీకి చెందిన తిప్పాయపల్లె ఉత్తయ్య 20 ఏళ్ల నుంచి వినాయక చవితి పండుగకు వినాయకుని విగ్రహం సొంతంగా తయారు చేస్తున్నాడు. కాలనీలో చందాలు పోగుచేసి తయారు చేసిన విగ్రహం వద్ద పూజలు చేస్తే చాలా ఆనందంగా ఉంటుందని వారంటున్నారు.

● రు.10 వేలు విలువ జేసే విగ్రహం కేవలం రు.2500 తయారు చేసుకుంటున్నామని వారంటున్నారు. వినాయక చవితికి 15రోజుల ముందు నుంచే ఈ విగ్రహం తయారు చేస్తామని, విగ్రహం తయారు చేసినన్ని రోజులు పిల్లలు సహా పెద్దలు, వృద్ధులు కూడా అక్కడే ఉండటంతో పండుగ వాతావరణం నెలకొంటుంది.

● విగ్రహ తయారీ దారుడు ఉత్తయ్య అదే గ్రామానికి చెందిన వడ్ల నారాయణ వద్ద చిన్నప్పటి నుంచి వడ్రంగి పని నేర్చుకున్నాడు. గురువు ఆదేశాల మేరకు చిన్నప్పుడు మట్టితో చిన్న చిన్న గణపతి విగ్రహాలు తయారు చేసే వాడు. ఆ అనుభవంతో కాలనీ ఏర్పడిన సమయంలో (20ఏళ్ల క్రితం) మట్టితో గణపతి విగ్రహం చేసి వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కాలనీలో ప్రతి ఏటా విగ్రహం సైజు పెంచుతూ తయారు చేస్తున్నాడు.

● మొదట్లో కేవలం బంక మట్టితో మాత్రమే విగ్రహం తయారు చేసేవారు. సైజు పెరగడంతో బరువు ఎక్కువ అవుతున్న కారణంగా ప్రస్తుతం వరి చెత్త, కాగితాలు, అట్టలు, వెదురు కట్టెలతో ఆకారం తయారు చేసి తర్వాత మట్టి పోత పోస్తున్నాడు. అనంతరం సహజ రంగులు వేసి విగ్రహం తయారు చేస్తున్నాడు. దీంతో విగ్రహం బరువు తక్కువగా ఉంటుందని వారంటున్నారు.

పీఓపీతో అనర్థాలు...

● పీఓపీ భూమిలో త్వరగా కరగదు. జిప్సంగా మారి కాలుష్యానికి కారణమై నీటిలోని ప్రాణవాయువును తగ్గిస్తుంది. దీంతో జలచరాల జీవనానికి ముప్పు ఏర్పడుతుంది.

● భూమిలోకి నీటిని పోని వ్వదు. దీంతో నీరు ఆవిరై వృథా అవుతుంది. నీటిలో కూడా త్వరగా కరుగదు.

● నీటి కాఠిణ్యాన్ని పెంచి నాణ్యతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

● నీటిలోకి చేరిన పీఓపీ ఆమ్లత్వాన్ని, టీడీఎస్(టోటల్ డిస్సాల్వ్డ్ సాలిడ్) శాతాన్ని పెంచుతాయి.

● పీఓపీతో పాటు ఉపయోగించే రంగులతో హానికరమైన పాదరసం, కాడ్మియం, సీసంలు నీటిలో చేరతాయి. ఈ నీటిని తాగితే కిడ్నీ, నాడీ వ్యవస్థకు సంబంధించిన రోగాలు వస్తాయి.

ఇలా చేద్దామా?

● చవితి పందిళ్లు ఏర్పాటు చేసే వారికి సంబంధిత అధికారులు పీఓపీ విగ్రహాల వల్ల ఏర్పడే దుష్ప్రభావాలను వివరించాలి. ఎంతటి ప్రమాదాలకు దారి తీస్తాయో తెలిపే కరపత్రాలను, బ్రోచర్లను అందజేశాలి.

● ఇకపై పీఓపీ విగ్రహాలను అనుమతించేది లేదని స్పష్టం చేయాలి.

● పీఓపీ విగ్రహాలకు అధికారులు అనుమతులు ఇవ్వకూడదు. పీఓపీ విగ్రహాలు వాడబోమని కమిటీ నాయకులతో లిఖితపూర్వకంగా హామీ తీసుకోవాలి. అలా హామీ ఇచ్చిన వారికి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి.

● పండుగ రోజున ఉదయాన్నే ప్రతి విగ్రహం వద్దకు వెళ్లి పరిశీలించాలి. ఇచ్చిన హామీకి విరుద్ధంగా పీఓపీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉంటే తొలగించాలని చెప్పాలి. లేకుంటే జరిమానా తప్పదని హెచ్చరించాలి.

● ఇక మీదట పీఓపీతో విగ్రహాలు తయారు చేయవద్దని, విగ్రహాలకు కేవలం సహజ రంగులనే వాడాలని ఆ విగ్రహాలను తయారు చేసే రాజస్థానీ కళాకారులకు సూచించాలి.

...పై ప్రభావం..

...చేస్తే ఆ నీటిని వాడే
...మూపు దెబ్బతినే
...అవకాశం ఉంది.
...హాల వల్ల నీరు
...తింటాయి. ప్రతి
...
...ల్లా కో-ఆర్డినేటర్, రాజంపేట



సహజ రంగులు వాడాలి..



కాలుష్యాన్ని నివారించగలిగే శక్తి మన చేతుల్లోనే ఉంది. పీఓపీ విగ్రహాలు, వాటికి వేసే కృత్రిమ రంగులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయి. ఈ రంగుల ఫలితంగా చర్మ వ్యాధులతోపాటు దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదముంది. అందుకే విగ్రహాలకు సహజమైన రంగులనే వాడాలి. అందమైన విగ్రహాల పేరుతో ఎంతో డబ్బు ఖర్చు చేసి పర్యావరణ కాలుష్యానికి మనమే కారణం అవుతున్నాం.

- డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, కడప

సంతోషంగా ఉంది



సొంతంగా తయారు చేసిన వినాయకుని విగ్రహాలతోనే 20 ఏళ్ల నుంచి కాలనీలో పండుగ జరుపుకుంటున్నాం. పగలు వడ్రంగి పని చేసి, సాయంత్రం, రాత్రిళ్లు మాత్రమే విగ్రహం పని చేస్తా. నాతో పాటు కాలనీ వాసులు కూడా విగ్రహం తయారీకి సహకరిస్తున్నారు. అందరం కలసి పండుగ సంతోషంగా జరుపుకుంటాం. విగ్రహం చేసినన్నాళ్లు పిల్లలు, పెద్దలు అంతా ఇక్కడే ఉంటారు. రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు పని చేస్తా.

- ఉత్తయ్య, విగ్రహ తయారీ దారుడు, విభరాపురం కొత్తకాలనీ



శ్రీ ఆంజనేయం..

వేంపల్లె : గండిలో పాపాఘ్ని నదిలో వీరన్నగట్టుపల్లె బ్రిడ్జి వద్ద వేంపల్లెకు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పాపాఘ్ని నదిలోని ఇసుకలో ఆంజనేయుని చిత్రాన్ని ఆకర్శణీయంగా తీర్చిదిద్దారు. ఆ దారిన వెళుతున్న భక్తులంతా ఈ చిత్రాన్ని చూసి ఆశ్చర్య చకితులయ్యారు. ఇదే పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అక్కడున్న కాశినాయన క్షేత్రం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పాములూరుకు చెందిన పాములూరు టైగర్స్ పేరిట యువకులు గండిరోడ్డులో అన్నదానం చేశారు. అలాగే వేంపల్లెకు చెందిన యువకులు గండిలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

గండి క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో అంజన్న



జై చిరంజీవా...



గండిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తజనం



గండిలో స్వామి దర్శనానికి తరలివచ్చిన జనం

శ్రావణ శనివారం సందర్భంగా గండి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించి అంజన్నను దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేర్చుస్వామి అంటూ వేడుకున్నారు. – చక్రాయపేట

వెల్లాలలో పూజలు



శ్రావణ శనివారం కావడంతో వెల్లాలలోని సంజీవరాయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం స్వామివారిని ఊరేగింపును నిర్వహించారు. - ప్రొద్దుటూరు (రాజుపాళెం)



■శ్రీ సర్వోదయ ITI పొద్దుటూరులో SC, ST, BC మైనార్టీలకు ఫిట్టర్, సివిల్, మోటార్ మెకానిక్ కోర్సులు ఉచితం, ఇతరులకు ఫీజ్, పాసైన వెంటనే ఉద్యోగావకాశం. 9440202888 [NA-7186]

■ శ్రీనివాస ITI ప్రొద్దుటూరు, ఎలక్ట్రీషియన్,సివిల్,సీట్లు, స్కాలర్‌షిప్‌కు అర్హులైన వారికి ఉచిత శిక్షణ, అడ్మిషన్లు ప్రక్రియ ముగియనున్నది.సంప్ర: 9490633112 [C-884789]

COMPUTER EDUCATION

■ బలిజ (OC), కాపు (OC) తెలగ (OC) విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ JAVA శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం Degree, B.Tech, MBA, MCA విద్యార్థులు అర్హులు. నెలకు 5 వేల రూపాయల స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ OTSI, C/o ఫ్యూచర్‌టెక్, క్రిష్ణాసర్కిల్, కడప, సెల్ : 80966 57572, 90102 82701 [L-598160]



FLAT FOR SALE

■ 950 sft 2 BHK 5th floor west facing at Built up circle @ 2,300/- per sft with Lift/Car parking/Generator & wood work. Ph : 75693 97533, 78424 73219. [V- 1455]

HOUSE FOR SALE

■ కడప ప్రకాష్ నగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలని లోని డీసెంట్ లోకాలిటిలో 266 చ॥గజాలలోని 59 Migh ఇల్లు అమ్మబడును డైరెక్టుగా సంప్రదించండి. 9030718 317, 9493841391 [C-884537]

■ తిరుపతి IIT,IISER, హైవీకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

LAND FOR SALE

■కడప మద్రాసు రోడ్డు పద్మశాలి కల్యాణ మంటపము ఎదురుగా రాయల్ గార్డెన్ నందు గల 8.3 సెంట్లు గల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 9441683166, 9440569470 [C-617223]

■ రైల్వే కోడూరుM.G.రోడ్డులోశ్రీకృష్ణదేవరాయలు విగ్రహందగ్గర(S.L.R.స్టూడియోప్రక్కన)డో.నెం. 9/435 గల చెప్పుల షాపు రూం&వెనుక గల ఖాళీ జాగాఅమ్మబడును.9989869877,9701573816. [T-74]



LEASE

■అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు ఇవ్వబడును. ప్రకాశంజిల్లా, మద్దిపాడు (మం), గుండ్లాపల్లి గ్రామం (గ్రోత్‌సెంటర్ నందు) గల ఫ్యాక్టరీ అద్దెకివ్వబడును ✆ 91772 69027, 99494 48033 [O-595254]

PLOTS FOR SALE

■ తిరుపతి IIT,IISER, హైవీకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

R/E WATNED

■WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]





BUSINESS SERVICE



■అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ఫ్లీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]

WANTED DEALERS

■ LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూ టివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

■ రోజుకు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు ముడిసరుకులు మేమే ఇస్తాం బైబ్యాక్ మేమే కొంటాం నో చార్జెస్ శ్రీ మాధ క్యాండిల్స్ సంప్ర: 7550173997, 7550173998 [C-885000]

తాజా వార్తల కోసం
లాగాన్ అవ్వండి
www.sakshi.com

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-173]

■చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884225]

MARRIAGE SERVICES

■శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్ (హిందువులకు మాత్రమే) వధు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను.రిజిస్ట్రేషన్‌ఫీజు లేదు. సంప్ర॥ కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్: 89773 40504. [N-6952]

■ https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ః తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■మైనము అచ్చు, క్రొవ్వత్తుల తయారికై డై మరియు కలర్‌దారం మావద్ద అతి తక్కువ ధరకు లభించును. సంప్రదించండి ✆ 95145 10574 [V- 596899]

■Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

CHANGE OF NAME

■I GAJJALA VIJAYAMMA (NEW NAME) W/O GAJJALA DEVA PRASAD PREVIOUSLY CALLED SHAIK MUNNI (OLD NAME) RESIDENT OF 94/243-2 MERY NAGAR, KADAPA,Y.S.R. DISTRICT. [C-822886]

■I, MUDAMALA SUDARSHAN S/O MUDAMALA NAGI REDDY R/OF SAVISETTPALLI (V&PO), S.A.KASINAYANA (MA) YSR KADAPA (DI) A.P. NOW I CHANGED MY NAME MUDAMALA SUDARSHAN REDDY (UID:416468074262) S/O MUDAMALA NAGI REDDY (NEW NAME) [C-617074]

ASTROLOGY

■మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటితో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లే అయితే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

HEALTH CARE



RHEUMATOLOGY



■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

NEURO



■డా॥ M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-4088]

EYE CARE CENTRE

■ డా॥ ప్రీతిమొహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. రైల్వే కోడూరు, డా॥ అయూబ్‌ఖాన్ హాస్పిటల్ ప్రతి నెల 1వ & 3వ ఆదివారం. ✆ 0877-2282286, 9393458357 [T-4743]

జాయింట్ రీప్లేస్‌మెంట్

■ డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2241]



■ శ్రీ శేషచల గ్రాఫిక్స్ నందు పనిచేయుటకు తెలుగు టైపింగ్ & ఫోటోషాప్ అనుభవం వున్నవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్ర: గాంధీరోడ్డు, వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా ప్రొద్దుటూరు.సంప్ర: 9505905005 [C-617072]

■ లేడీ డ్రైవర్ కావలెను మా సంస్థలో లేడీస్‌కు మాత్రమే డ్రైవింగ్ నేర్పించుటకు లేడీ డ్రైవర్ కావలెను. జీతం నెలకు 10,000/- సంప్ర: 9-30 AM TO 12:30. 4 PM TO 8 PM Con: 9640607877, 7893822140 [C-3263]

■ LEO బ్రాండ్ వేర్స్ నందు పనిచేయుటకు సెల్స్ మెన్స్, సెల్స్ గర్ల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత.సంప్ర గాంధీరోడ్డు, ఆపోజిట్ వెంకటేశ్వర థియేటర్. ప్రొద్దుటూరు.సంప్ర: 9030011283 [C-617073]

■ Walk in interview for Medical Representative At Proddatur, Graduate. Minimum 2 years Experience. 90597 40079,7/268 opp Bank of Baroda Homespeta .Proddatur. [C-860541]

■ కడప పట్టణం నందు లేడీస్ హాస్టల్‌లో వంట చేయుటకు ఆడమనిషి కావలెను. వసతి సౌకర్యం కల్పించబడును.సంప్ర: 9849800470, 986630052 [C-617219]

■ రాఘవ ఆటో ఫైనాన్స్ ప్రొద్దుటూరు, నందు పనిచేయుటకు క్యాషియర్ మరియు కడప రాయచోటి నందు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.సంప్ర:7680880289, 9100927494 [C-617234]

■ పార్ట్/ఫుల్ వ్యాపార అవకాశం ఇండియన్ ఆయుర్వేదిక్ కంపెనీ మన ప్రొద్దుటూరులో రిటైర్డ్ నిరుద్యోగులకు మహిళలకు MLM NET వర్క్ లీడర్స్ కు స్వాగతం ఈ రోజు మాత్రమే.సంప్ర: 9640466078 [C-884790]

■ కడప చెన్నూరు బస్టాండ్ కైలాస్ ప్రెస్ ప్రక్కన ఆపిల్ డిజిటల్స్ నందు ఫోటోషాప్,తెలుగుటైపింగ్ అనుభవం కలిగిన M/F ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.సంప్ర: 9441323760 [C-860664]

■ కడప మరియు బద్వేల్ APSRTC డిపో నందు పనిచేయుటకు TV బాయ్స్ , TV,మెకానిక్స్ మరియు బస్సులు శుభ్రం చేయుటకు (M/F) కావలెను.సంప్ర: 9948318409,9966690850 [C-860660]

■కడపలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. Age: 25-35 12 గం॥ డ్యూటి. 7000+భోజనం./ 8 గంటలు డ్యూటి 5,300.సంప్ర:9885698190, 7702936190 [C-617152]

■ తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థయందు Jobs కలవు. అకౌంటెంట్ (B.Com/M.Com with Tally).రిసెప్షనిస్ట్(Degree).మిషన్ ఆపరేటర్(డిప్లొమా /ITI with Electrical/Electronics). ఆఫీస్ బాయ్ (8th to Inter) ఆసక్తిగల వారు మీ పూర్తి Bio-Data ను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి Post Box No.126, S.V.University Post Office , Tirupati Address నకు పంపగలరు. [T-61]

■SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. కడప లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595436]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు నర్సులు,అయాలు,అటెండర్లు కావలెను.వయస్సు: 20-45 సం॥, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]

■ హైదరాబాద్‌లో 5 స్టార్ హోటల్స్ ఉత్సాహవంతులైన సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీ: 12,000 -13,900/- రూం+ భోజనం సౌకర్యం సాత్విక (ఎ) ప్రైజెస్, Sec. ఫోన్: 9030276056, 9010365443. [H-693393]

■ HYD 5Star Hotelsలో ఫిలియాక్టర్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■నెల్లూరు ప్రకాశ్ నగర్‌లో పనిచేయుటకు 35సం॥ల లోపు వయస్సు గల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యులు మాత్రమే. 99495 56556. [NA-102]

■ తిరుపతి నారాయణాద్రి హాస్పటల్ నందు పనిచేయుటకు HR Exe,IP Billing Exe, Telecaller,ఎలక్ట్రీషియన్స్,ప్లంబర్లు కావలెను. సంప్రదించండి: 70329 97522. [P- 2631]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మట్కా మానండి..

జీవితం బాగు చేసుకోండి



కార్యక్రమంలో పాల్గొన్న వివిధ విభాగాల అధికారులు, ప్రజలు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, చిత్రంలో కలెక్టర్ బాబూరావు, ఎస్పీ బాబూజీ

- 'పరివర్తన రావాలి.. మట్కా పోవాలి' కార్యక్రమం
- జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టర్ బాబూరావు, ఎస్పీ బాబూజీ

సాక్షి, కడప/కడప అర్బన్ :

'మట్కా వదిలేయండి.. జీవితం బాగు చేసుకోండి.. సమాజంలో గౌరవంగా బతకండి.. మంచితనం, నమ్మకంతో ముందుకు సాగి నవసమాజ నిర్మాణానికి నాంది పలుకుదాం' అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ అన్నారు. కడపలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ రూపొందించిన పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బాబూరావునాయుడు హాజరై డ్రమ్స్ వాయించి ప్రారంభించారు. అంతకుమునుపు కలెక్టర్ తోపాటు ఎస్పీ జ్యోతి ప్రజ్వలనతో పరివర్తనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రామంతో సహా ప్రతి ధర్మయుద్ధంలోనూ అంతిమ విజయం న్యాయానిదేనని చెప్పారు. ధర్మరాజు, దుర్యోధనుడి మధ్య సాగిన మాయాజూదంతో పాండవులకు జరిగిన నష్టాన్ని వివరించారు. అయితే మోసంలో కీలకపాత్ర పోషించిన శకుని గురించి కూడా తెలియజేశారు. మట్కాకు సంబంధించి ఆడిన వారు, వారిని ప్రోత్సహించిన వారు, నిర్వహించే వారు అందరూ శిక్షార్హులేనని చెప్పారు. ఓటమి తప్ప గెలుపే లేని ఆట ఏదైనా ఉందంటే అది మట్కా మాత్రమేనని వివరించారు.

చితికిన కుటుంబాలను ఆదుకుంటాం: కలెక్టర్

జిల్లాలో మట్కా మహమ్మారి బారిన పడి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మట్కాను వదిలిపెట్టి పరివర్తన దిశగా అడుగులు వేసిన ప్రతి ఒక్కరినీ మంచి మనసుతో దగ్గరకు తీస్తామని చెప్పారు. కష్టపడకుండా ఏమి రాదు, ఏదీ రాదు, అటువంటిది గ్యాంబ్లింగ్, మట్కాలో ఎలా వస్తుందని అన్నారు. మట్కా రహిత జిల్లాగా మార్చేందుకు ఎస్పీ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని, అందుకు తగ్గట్టు ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు.

ప్రతి కుటుంబం బాగుండాలి: ఎస్పీ

'సమాజాన్ని దెబ్బతీసే అసాంఘిక కార్యకలాపాల్లో ఒకటైన మట్కాను రూపుమాపాలి. ప్రతి కుటుంబం బాగుండాలి' అనేదే తన అభిమతమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కొంత మంది మట్కా నంబర్లను వేసేందుకు పిల్లలను పంపడం ద్వారా వారికి కూడా అలవాటైందని పేర్కొన్నారు. కొందరు సులభంగా డబ్బు వస్తుందని, అటు వైపుగా వెళ్లారని తెలియజేశారు. పుట్టుకతోనే ఎవరూ చెడు వ్యసనాల జోలికి వెళ్లరని, అయితే పరిస్థితులు అటువైపుగా మళ్లిస్తాయన్నారు. భావితరాలు బాగుండాలంటే, ఈతరం వారు మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా కేసులు పెడుతున్నా మార్పు రాలేదని, దీనిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడంతోపాటు బాధిత కుటుంబాలతో కూడా మాట్లాడి సాదక బాధకాలు తెలుసుకుని మట్కాను పూర్తిగా రూపుమాపాలని నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు. 'అందుకు ప్రత్యేకంగా పరివర్తన కార్యక్రమాన్ని రూపొందించాం.. అందరూ కలిసి రండి... తరిమికొడదాం' అంటూ ఆయన ప్రజలను, మీడియాను, అధికారులను అభ్యర్థించారు.

'రావాలి పరివర్తన.. పోవాలి మట్కా' నినాదంతో ముందుకు వెళతామని వివరించారు. పరివర్తనలో పరి అంటే పది మందితో కలిసి పని చేసే పద్ధతిలో మార్పు వంటిదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి, జడ్జి యూయూ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఏఎస్పీ కృష్ణారావు, స్టెప్ సీఈఓ మమత, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, డీఎస్పీలు సుధాకర్, రాజగోపాల్‌రెడ్డి, మాసుంబాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కార్యక్రమం

- కళాజాత బృందం వారిచే విచిత్ర వేషధారణలు, ఇతరత్రా కార్యక్రమాల ద్వారా మట్కా మహమ్మారి జీవితాలను ఎలా భగ్నం చేస్తుందో అనే విషయంపై కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. 'ఐ' చలన చిత్రంలోని పాట కోసం కళాజాత బృందంలోని రోషన్ తన విచిత్ర వేషధారణతో ఆకట్టుకున్నారు.
- మట్కా వల్ల నిండు జీవితాలు ఎలా బలవుతాయోనన్న విషయంపై రూపొందించిన డాక్యుమెంటరీని జిల్లా జడ్జి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ డాక్యుమెంటరీ అందరి హృదయాలను ఆకట్టుకుంది.



ఐ చిత్రంలోని వేషధారణను ప్రదర్శిస్తున్న కళాజాతా బృందం సభ్యుడు

సర్వస్వం కోల్పోయా



నా పేరు సయ్యద్ జాఫర్. నేను మైదుకూరులో బీటరుగా పని చేస్తూ సర్వస్వం కోల్పోయాను. అది ఎంత అంటే చెప్పుకోలేనంత. దాదాపు పదుల సంఖ్యలో ఉన్న ఎకరాల మేర పొలం అమ్ముకున్నా. పది మందిలో గౌరవంగా బతికిన నేను మట్కా కారణంగా కొంత ఇబ్బంది పడ్డాను. ఇల్లు కూడా అమ్ముకున్నా. కనీసం ఎప్పుడో ఒకసారైనా తగులుతుందనుకుంటే ఆశ ఆశగానే మిగిలిపోయింది. ఉన్న వన్నీ అమ్ముకున్నా. ఇక వృథా అనుకుని చేతిలో డబ్బుల్లేక ఆగిపోయి కష్టంతో బతుకుతున్నా.

ఎన్ని సార్లు డబ్బు పెట్టినా పోయింది



నా పేరు మచ్చాస్వామి. ప్రొద్దుటూరుకు చెందిన నేను బీటర్‌గా పని చేశాను. నాకు ముగ్గురు పిల్లలు. తొమ్మిది మంది అన్నదమ్ములు. హ్యాపీగా ఉన్న నా సంసారంలో మట్కా అలజడి రేపింది. సరిగ్గా 24 ఏళ్ల వయసులో స్నేహితుడు మట్కా గురించి చెప్పాడు. నేను అటు వైపు మొగ్గ చూపాను. డబ్బులు ఎన్ని సార్లు పెట్టినా పోయిందే గానీ వచ్చింది లేదు. ఐదారేళ్ల తర్వాత మట్కా మీద విరక్తి పుట్టి వద్దనుకుని డ్రాప్ అయ్యాను. ఇప్పుడు మంచి పనులు మాత్రమే చేస్తూ గౌరవంగా బతుకుతున్నా. ముగ్గురు పిల్లలూ స్థిరపడ్డారు. ఇంతకంటే నాకు సంతోషం లేదు.

రెండు, మూడు ఘటనలు కదిలించాయి



నా పేరు వేణుగోపాల్. మాది ఎర్రగుంట్ల. మధ్య తరగతి కుటుంబానికి చెందిన నేను కష్టాన్ని నమ్ముకుని జీవించేవాణ్ణి. స్నేహితుని రూపంలో మట్కా దాపురించింది. ఎర్రగుంట్లలో ప్రభుత్వం ఇచ్చిన రెండు సెంట్ల స్థలాన్ని అమ్మి వచ్చిన సొమ్ముతో మట్కా ఆడాను. ఎకరా భూమి ఉంటే అదీ అమ్ముకున్నాను. నాజ జీవితంలో జరిగిన రెండు, మూడు ఘటనలు నన్ను కదిలించాయి. దీంతో మట్కా మానేసి వేరే షాపులో కష్టపడి పని చేస్తూ జీవితాన్ని పోషించుకుంటున్నా.

వ్యసనాలతో అనారోగ్యం పాలయ్యా



నా పేరు గౌస్‌పీర్. మాది రాజంపేట. రోజూ మట్కా పిచ్చిలో పడి ఇష్టాను సారం డబ్బులు తగలేశా. అంతేకాదు పలు సార్లు మట్కాలో వచ్చిన సొమ్ముతో జల్సాలు చేశా. తినడం, తాగడం, మట్కా నంబర్లు వేసుకుంటూ జీవితం సాగించా. ప్రస్తుతం జీవితంలో అనుకోని ఎదురుదెబ్బ తగిలింది. లివర్ చెడిపోయింది. పసరికలతో ఆరోగ్యం చెడిపోయింది. కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయి. ఆస్పత్రుల వెంట తిరుగుతున్నా. మట్కా వల్లనే నాకు ఈ సమస్యలు.

సన్మార్గంలో నడవాలి



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యా సంస్థల యజమానులు



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

ప్రొద్దుటూరు కల్చరల్ : యువత ఈవ్‌టీజింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, క్రికెట్ బెట్టింగ్స్ తదితర వ్యసనాల జోలికి వెళ్లకుండా సన్మార్గంలో నడవాలని స్టీల్ ప్లాంట్ సాధన సమతి అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యువతను చైతన్యం చేసేందుకు జీవనజ్యోతి విద్యా సంస్థలు, రాణితిరుమలదేవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం భారీగా శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీరోడ్డు, విజయ్‌కుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్ మీదుగా పుట్టపర్తి సర్కిల్ చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ క్షణికావేశానికి లోనయి తప్పులు చేయడం ద్వారా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. 'యువతా మేలుకో .. గమ్యాన్ని తెలుసుకో' అనే నినాదంతో శాంతి ర్యాలీని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. జీవనజ్యోతి విద్యాసంస్థల చైర్మన్ గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, తప్పుదారి పడితే సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాలీలో విద్యార్థులు ఈవ్‌టీజింగ్, మట్కా, మద్యపానం వల్ల కలిగే అనర్థాలు, ఇతరులు ప్రమాదంలో ఉన్నప్పుడు సాయం చేయాలని తెలిపే వేషధారణలు, నాటకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ రెడ్డి సురేష్, రాణితిరుమల దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమర్‌నాథరెడ్డి, మాస్టర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునిభాస్కర్‌రెడ్డి, పూర్ణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ యోగానందరెడ్డి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ డాక్టర్ మాకొద్దు

- డాక్టర్లు, సిబ్బంది ఏకగ్రీవ తీర్మానం

ప్రొద్దుటూరు క్రైం : 'ఆ డాక్టర్ మాకొద్దు.. ఆయన ఆస్పత్రిలో ఉంటే భయం భయంగా పని చేయాల్సి వస్తుంది.. ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలని వైద్య విధాన పరిషత్ అధికారులకు విన్నవించుకుందాం' అని వైద్యులు, సిబ్బంది ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం మెడికల్ సూపరింటెండెంట్‌పై జరిగిన దాడికి సంబంధించి శనివారం వైద్యులు, నర్సులు, ఇతర విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆస్పత్రిలోని మరో వైద్యుడితో విభేదాలు ఉన్న కారణంగా.. ఆర్థో సర్జన్ డేవిడ్ రాజ్ సిరంజితో దాడి చేశారన్నారు. తనకు సూది గుచ్చుకోలేదని, తన చొక్కాపై రక్తం పడిందని, సిబ్బంది చెప్పేంత వరకు తనకు తెలియదని తెలిపారు. అదృష్టవశాత్తు సూది గుచ్చుకోలేదన్నారు. ఆస్పత్రిలో మరో ఇద్దరిని డేవిడ్ సర్జన్ లక్ష్యంగా చేసుకున్నారని, ఈ కారణంగా అతను ఆస్పత్రికి మళ్లీ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అన్ని దారులలో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యులతోపాటు ఇతర విభాగాల సిబ్బంది ఆయన విషయంలో భయాందోళన చెందుతున్నారన్నారు. ఇలా భయంతో విధులు నిర్వహించలేమని, కావున డేవిడ్ రాజ్‌ను ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలన్నారు. వైద్యులు, ఇతర విభాగాల సిబ్బంది కూడా సూపరింటెండెంట్ అభిప్రాయంతో ఏకీభవించారు. ఈ మేరకు అందరూ సంతకాలు చేసి వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు పంపించాలని తీర్మానం చేశారు. వైద్యులందరూ బాధ్యతగా పని చేయాలని, ఆస్పత్రికి మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. సమావేశానికి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ ఉద్యోగులు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు.

నంద్యాలకు వెళ్లిన సీఎం

వల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం కడప విమానాశ్రయం నుండి నంద్యాలకు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. తిరుపతిలో వున్న ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 10.04 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ, కమలాపురం , మైదుకూరు నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జ్‌లు పుత్తా నరసింహారెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్‌లు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, కడప నగర డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా తదితరులు సీఎంను కలిసి స్వాగతం పలికారు. అనంతరం 10.12 గంటలకు అప్పటికే సిద్ధంగా ఉన్న హెలికాప్టర్‌లో ఉప ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు బయలు దేరి వెళ్లారు. కాగా ఆదివారం మధ్యాహ్నం నంద్యాల నుండి కడప విమానాశ్రయానికి హెలికాప్టర్‌లో వచ్చి ఇక్కడి నుండి విమానంలో విజయవాడ వెళ్లనున్నారు. డీఎస్పీ మాసూమ్ బాషా, కడప అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్‌ఐలు హేమకుమార్, రోషన్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ చిన్న రాముడు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బాలుని ఆచూకీ తెలపండి


తప్పిపోయిన ఖాజాపీర్

కడప అర్బన్ : కడప–కర్నూలు జాతీయ రహదారిలో టోల్‌ప్లాజా వద్ద శనివారం ఐదేళ్ల బాలుడు స్థానికులకు చిక్కాడు. తాలూకా ఎస్ఐ ఎన్ రాజరాజేశ్వర్‌రెడ్డి సిబ్బందితో బాలుని ఆచూకీ కోసం ప్రయత్నించారు. తన పేరు ఖాజాపీర్ అనీ, తన తండ్రిపేరు ఖాదర్ బాషా అని చెబుతున్నాడు. తన తండ్రి పెయింటింగ్ పని చేస్తాడ తెలిపాడు. ఎక్కడ ఇల్లు అని ప్రశ్నించగా అంగడివీధి అనీ తెలిపాడు. పోలీసు సిబ్బంది అంగడి వీధిలో విచారించగా ఆచూకీ తెలియరాలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు. వివరాలకు 08562–242132, 94407 96907ను సంప్రదించాలన్నారు.

8గంటల పని కల్పించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులకు రోజుకు ఎనిమిది గంటల పని కల్పించాలని కడప డివిజన్ పోస్టల్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రామిరెడ్డి డిమాండ్ చేశారు. పోస్టల్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక పోస్టల్ ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన శనివారానికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవక్‌లను డిపార్టుమెంట్ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ రాము, గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు అభిషేకం, ఎన్ శ్రీనివాసులు, కరీముల్లా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సేవలో విద్యార్థినులు


భక్తుల సేవకు తరలి వెళుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు

కడప ఎడ్యుకేషన్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకుని 4వ శనివారం నగర సమీపంలోని పాలకొండరాయ దేవస్థానంలో నిర్వహించిన ఉత్సవాల్లో భక్తులకు కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా భక్తులకు భోజనాలు వడ్డించడం, భక్తులను క్యూలో దర్శనానికి పంపడం, ప్రసాదాలను పంపిణీ చేయడంతోపాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గుడి పరిసరాలను పరిశుభ్రం చేశారు. భక్తులకు విద్యార్థులు అందించిన సేవలను గుర్తించిన ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్, చైర్మన్ బాలసుబ్బారెడ్డి, ధర్మకర్తలు రవిశంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, యోగేష్ అభినందించారు. కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ సాహెబ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామాంజులరెడ్డి, సమత, అధ్యాపకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు.. గట్టి మేలు..

కడప ఎడ్యుకేషన్ :

ఈ నెల 25న వినాయకచవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని లిటిల్ వి ప్లే స్కూల్ డైరెక్టర్ నమిత పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె శనివారం శంకరాపురంలోని స్కూల్లో మట్టితో వినాయక విగ్రహాల తయారీ గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక విగ్రహాలను మట్టితో చేసినవే ఉత్సవాల్లో వినియోగించాలన్నారు. దీంతో పర్యావరణ పరిరక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మట్టి విగ్రహాలను తయారు చేయించారు. అనంతరం నమిత మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా వాతావరణంలో కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. దీనికి తోడు ప్లాస్టిక్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలను వాడి మరింత కాలుష్యాన్ని చేయవద్దని సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే వాడాలన్నారు. అనంతరం మట్టితో తయారు చేసిన విగ్రహాలను పలువురు విద్యార్థులకు అందజేశారు.


మట్టి విగ్రహాల తయారీ గురించి వివరిస్తున్న టీచర్లు


మట్టి విగ్రహాల తయారీలో చిన్నారులు

నగరపాలకోన్నత పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

వైవీయూ : కడప నగరంలోని నగరపాలకోన్నత పాఠశాల (మెయిన్)కు కడప రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ అధ్యక్షుడు శివరామిరెడ్డి, కార్యదర్శి వారణాసి ప్రతాప్‌రెడ్డి విచ్చేసి పాఠశాలకు ఆరు ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చరిత్ర కలిగిన మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌కు తమ వంతు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులుగా ఉన్నతస్థాయికెదిగారని గుర్తు చేశారు. అలాగే మన్యంవీరుడు అల్లూరి చదివిన పాఠశాలగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. ఇలాంటి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యం, అనిల్, సభ్యులు రేఖం నారాయణ, దేవతి శంకరయ్య, దామోదర గుప్త, రెడ్డప్ప, తాజుద్దీన్, కోట సుబ్బారావు, మాధవరెడ్డి, పట్టుపోగుల పవన్‌కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.


పాఠశాలకు ఫ్యాన్లు అందజేసిన రోటరీక్లబ్ సభ్యులు

ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తా

కలెక్టర్ బాబూరావునాయుడు

కడప కల్చరల్ : జిల్లాలోని ఫొటో, వీడియో గ్రాఫర్ల సమస్యలను తప్పక పరిష్కరించగలమని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో కడప నగర ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు తెలుసుకున్నానని, ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంటే వాటిని తప్పక పరిష్కరిస్తామన్నారు. ఎస్పీ బాబూజీ అట్టాడ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న ఫొటో, వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించేందుకు తప్పక కృషి చేస్తామన్నారు. ప్రత్యేక అతిథులు న్యాయవాది అజయ్‌కుమార్‌వీణా. ఎక్సైజ్ శాఖ అధికారి చైతన్య మురళి మాట్లాడారు. అనంతరం ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ యల్లేశ్వరరావు పరిణామ క్రమాన్ని వివరించారు.

లఘుచిత్రం ప్రచార ర్యాలీ

కడప కల్చరల్ : స్థానిక పాత బస్టాండులోని పోతుల పీవీఆర్ ట్రావెల్స్, పీవీఆర్ డిజిటల్స్ స్టూడియో వద్ద నుంచి జిల్లాలోని ఔత్సాహిక కళాకారులు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ప్రచార ర్యాలీని ఆ సంస్థ అధినేత పోతుల వెంకట్రామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో యువ కళాకారులు నిర్మించిన 'నేను తప్పు చేశాను' లఘు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నారని తెలిపారు. సమాజానికి సమస్యగా మారిన ఒక అంశంపై ఈ చిత్రాన్ని నిర్మించడం ప్రశంసనీయమన్నారు. ర్యాలీలో కళాకారులు, యువకులు పాల్గొని నగరంలోని పలు ముఖ్య కూడళ్ల ద్వారా కళాక్షేత్రానికి చేరారు. హేమారెడ్డి, శివారెడ్డి, చంద్రారెడ్డి, రాజా, చిత్రం బృందం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్ అలీషా దర్గా ఉరుసు


దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న భక్తులు

కడప కల్చరల్ : కడప నగరం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ సర్కిల్‌లోని హజరత్ సయ్యద్‌షా మొహర్ అలీషా దర్గా ఉరుసును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా మహమ్మద్ జమాలుల్లా బాషాసాహెబ్ గంధం కలశంతోపాటు పూలచాదర్‌ను ఊరేగింపుగా దర్గా వద్దకు చేర్చి గురువుల మజార్ వద్ద సమర్పించారు. అనంతరం ఫాతెహా నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన ఖవ్వాలీ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

పంట నేస్తాలను సంరక్షించాలి

కడప అగ్రికల్చర్ :

పంట నేస్తాలైన పురుగులను, ఈగలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని కేవీకే కో –ఆర్డినేటర్ డాక్టర్ ఏ వీరయ్య సూచించారు. ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆయన రైతులకు తేనెటీగలను కాపాడుకోనే విధానంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనెటీగలు పంటలకు ప్రధాన మిత్రులని పేర్కొన్నారు. పంట పూత సమయంలో పూతపై వాలి వాటి మకరందాన్ని పీల్చుతాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మదన్‌మోహన్, స్వర్ణలతాదేవి తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి సమన్వయం అవసరం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్

లీగల్ (కడప అర్బన్) : జిల్లాలోని వివిధ శాఖల మధ్య సమన్వయంతోనే కేసుల పరిష్కారం త్వరగా పూర్తవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కోర్టులో శనివారం సాయంత్రం లోక్ అదాలత్ భవన్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను న్యాయమూర్తులు, జడ్జిలు పరిష్కరించాలన్నారు. వారికి పోలీసు, ఎక్సైజ్, అటవీ, జైళ్ల శాఖల వారు న్యాయ శాఖ వారికి సహకరించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బాబూరావు నాయుడు, జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ విష్ణు ప్రసాద్ రెడ్డి, న్యాయమూర్తులు శ్రీనివాసమూర్తి, జిల్లా నాలుగవ అదనపు న్యాయమూర్తి అన్వర్ బాషా, జిల్లాలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్‌లు, అటవీ, పోలీసు, కేంద్ర కారాగారం, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భాగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాకియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దద్రిక 4) అధివన

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబరం స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18 d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25 d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728 c) 16728 d) 14728 e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12 d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620 d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March c) April d) January e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March
   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these





9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three c) Two d) Four e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10% c) 15% d) 18% e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006 c) 2008 d) 2009 e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250% c) 450% d) 350% e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37% c) 42% d) 46% e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600 c) 1800 d) 900 e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5 c) 5 : 8 d) 7 : 9 e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.


16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193 d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13 d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227 d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465 c) 475 d) 485 e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234 c) 236 d) 238 e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m. c) 10.20 a.m. d) 10.20 p.m. e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   $3 + 340 = ?^3$
   $343 = ?^3$
   $? = 7$ **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   $324 \times 6 + 1849 \times 7.5 = ?$
   $? = 15811 \cong 15810$ **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   $\therefore ? = 8 - 5 \Rightarrow 3$ **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   $? = 507 \cong 505$ **Ans: b**
6. In April:
   $= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
   = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
    = 11.11% **Ans: e**
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 **Ans: c**
12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
    $\cong 32\%$ **Ans: a**
14. Required average
    $= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
    $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 **Ans: d**

17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21. 

    Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
    ∴ Remaining distance = 30 km
    time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
    = 20 min
    ∴ They meet at 10:20 a.m. **Ans: c**

దారి చూపండి



E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.



గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞలు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ




పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



అంకెలు కలపండి.. రంగులు వేయండి







• ప్రమాదమని తెలిసినా...!

అనుకోకుండా జరిగే ప్రమాదాలు ఒకెత్తు ... ప్రమాదం అని తెలిసి కూడా ఎదురెళ్లడం అవివేక మినిపిస్తుంది. రైలు నుంచి దిగి.. ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వెళ్లాల్సిన ప్రయాణికులు తొందరో.. లేక ముందుగా వెళ్లాలన్న ఆత్రమో తెలియదు కానీ.. కడప రైల్వేస్టేషన్‌లో కొందరు రైలు ఇంజిన్ ముందు నుంచి వెళ్తుండగా సాక్షి కెమెరాకు చిక్కారు.

- ఫొటోలు : బెల్లం రవికుమార్

రాష్ట్రస్థాయి పోటీల్లో

సత్తాచాటాలి



ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో అతిథులు

కడప స్పోర్ట్స్ : జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ చైర్మన్ తోటకృష్ణ ఆకాంక్షించారు. శనివారం కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడాపాఠశాలలో ఫుట్‌బాల్ అండర్–14 జిల్లా జట్టు తుది జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా నుంచి పలువురు జాతీయస్థాయిలో రాణించారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారి ఎ.నటరాజరావు మాట్లాడుతూ క్రీడాకారులు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు అనంతపురంలోని ఆర్‌డీటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రదర్శన కనబరిచి విజేతలుగా రావాలని ఆకాంక్షించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్‌హుస్సేన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మైఖేల్ డానియల్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ తొలుత ప్రాబబుల్స్‌ను ఎంపికచేసి వీరికి ఈనెల 13 నుంచి19వ తేదీ వరకు క్రీడాపాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని తుదిజట్టుకు ఎంపికచేశామని తెలిపారు. జాతీయస్థాయి పోటీలు సైతం మనరాష్ట్రంలోనే నిర్వహించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కావున క్రీడాకారులు మంచి ఆటతీరును కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడాపాఠశాల చీఫ్ కోచ్ ప్రసాద్‌రెడ్డి, కోచ్ ఎం.హరి, యంగ్‌మెన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా అండర్–14 జట్టు : ఎం.జగదీష్, ఎండీ యాసీన్, బి.బాలాజీ, పి.నాగేశ్వర్‌రెడ్డి, ఎండీ రఫి, వి.రాఘవేంద్ర, డి.పూజిత్, సి.వెంకటశివ, పి.సాయిజశ్వంత్, ఎం.మహేష్, కె.జగదీష్, జె.బన్నీ, ఎన్.బాషా, కె.పరమేశ్వర్‌రెడ్డి, బి.సాయిరాం, బి.కొండారెడ్డి, జి.రాజేష్, బి.మనోజ్‌కిరణ్‌రెడ్డి, ఎ.రామ్మూర్తినాయుడు, కె.ధనుంజయరెడ్డి.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కడప అగ్రికల్చర్ : ఆదివారం కూడా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరు ఎం శివప్రసాదరెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని బిల్లు వసూలు కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. కావున వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

ధరణి దండయాత్ర..!

కడప స్పోర్ట్స్ :

చిత్తూరు బ్యాట్స్‌మన్ ధరణికుమార్ 158 నాటౌట్

కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో చిత్తూరు, కృష్ణా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన చిత్తూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 105.5 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని ధరణికుమార్ 27 ఫోర్లు, 1 సిక్సర్‌తో 158 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆచ్యుతానంద 24 పరుగులు చేశాడు. కృష్ణా జట్టు బౌలర్లు సుభాని 4 వికెట్లు, హర్ష 2, పృథ్వీ 2, మానస్ 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్లు ఏమీ కోల్పోకుండా 9 పరుగులు చేసింది. కృష్ణా బ్యాట్స్‌మన్ పవన్ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



తలపడుతున్న చిత్తూరు-కృష్ణా జట్లు



158 పరుగులు చేసిన ధరణికుమార్



4 వికెట్లు తీసిన సుభాని

వెస్ట్‌కు చుక్కలు చూపిన ఈస్ట్..

కేఎస్ఆర్ఎం క్రీడామైదానంలో పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన తూర్పుగోదావరి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.పశ్చిమ గోదావరి జట్టు 48.2 ఓవర్లలో 64 పరుగులకు కుప్పకూలింది. తూర్పుగోదావరి బౌలర్లు సందేశ్ 4 వికెట్లు సూర్యచైతన్య 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 45 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేసింది. జట్టులోని పాండురంగరాజు 26, కునాల్‌సింగ్ 20 పరుగులు చేశారు. సూర్యచైతన్య 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పశ్చిమగోదావరి బౌలర్లు సత్యదేవ, జాన్‌రిచర్డ్స్ చెరో వికెట్ తీశారు. దీంతో తొలిరోజు ఆటమగిసింది.

హోరాహోరీగా నెల్లూరు-విశాఖ మ్యాచ్..

కేఓఆర్ఎం మైదానంలో విశాఖపట్టణం, నెల్లూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విశాఖ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 68.5 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని జతిన్‌భరద్వాజ్ 59 పరుగులు, ఫర్హత్ ఖాదరి 35, రోహన్‌పవన్‌కుమార్ 32 పరుగులు చేశారు. విశాఖ బౌలర్లు శ్రీకర్‌సాయిరెడ్డి 5 వికెట్లు భార్గవ్ 4 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 22 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. జట్టులోని నితీష్ 51 పరుగులు చేశాడు. నెల్లూరు బౌలర్లు మాధవ్ 1, ప్రసాద్ 1 వికెట్ తీశారు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.

రసవత్తరంగా బేస్‌బాల్ పోటీలు

జమ్మలమడుగు : రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బేస్‌బాల్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. 11 జిల్లాలకు చెందిన బాలుర జట్లు, 9 జిల్లాలకు చెందిన బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళం–పశ్చిమగోదావరి, ప్రకాశం–కర్నూల్ జట్ల మధ్య పోటీలు నువ్వా నేనా అన్నస్థాయిలో జరిగాయి. బాలుర విభాగంలో శ్రీకాకుళం–ప్రకాశం, చిత్తూరు–గుంటూరు జట్ల మధ్య జరిగాయి. శనివారం జరిగిన పోటీల్లో 9–8తో శ్రీకాకుళం జట్టు గెలుపొందింది. ఇతర పోటీల్లో, ప్రకాశం, గుంటూరు, అనంతపురం, వైఎస్సార్ జిల్లా జట్లు గెలుపొందాయి.

బాలికల విభాగంలో...

బాలికల విభాగంలో చిత్తూరు– గుంటూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 3–1తో చిత్తూరు,. కృష్ణా–వైఎస్సార్‌జిల్లా మధ్య జరిగిన పోటీలో 3–0తో కృష్ణా, ప్రకాశం– విజయనగరం 12–6, పశ్చిమ గోదావరి–తూర్పుగొదావరి 7–3, శ్రీకాకుళం– కర్నూల్ 11–0, విజయనగరం–కర్నూల్ 7–2, శ్రీకాకుళం– ప్రకాశం జట్ల మధ్య జరగిన మ్యాచ్‌లో 5–3తో శ్రీకాకుళం జట్లు గెలుపొందాయి.



హోరాహోరిగా ఆడుతున్న బాలికల జట్టు

క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన జట్లు..

ఆదివారం క్వార్టర్ ఫైనల్ జరగనుంది. బాలుర విభాగంలో పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా, వైఎస్సార్ కడప, శ్రీకాకుళం, ప్రకాశం జట్లు, బాలికల విభాగంలో చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, కృష్ణా, కడప జట్ల మధ్య పోటీ జరుగుతుందని బేస్‌బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న తెలిపారు. ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్

లీగల్ (కడప అర్బన్) : జిల్లాలోని 37 కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులోని లోక్ అదాలత్ భవన్‌లో జిల్లాలోని మెజిస్ట్రేట్‌లతో న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 కంటే ముందున్న కేసులతో పాటు, నాన్ బెయిలబుల్ వారెంట్‌లు తదితర అంశాలకు సంబంధించిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే ఎప్పటికపుడు తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. అనంతరం వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు జడ్జి శ్రీనివాసమూర్తి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ విష్ణుప్రసాద్ రెడ్డి, నాలుగవ అదనపు జడ్జి అన్వర్ బాష, జిల్లాలోని మెజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు.



హాజరైన జడ్జిలు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న గోకవరపు శ్రీనివాస్

సాక్షి Weekend వైఎస్‌ఆర్‌ జిల్లా SUNDAY 20-8-2017 8&9

చవితి సంబరాలు దగ్గర పడ్డాయి. ఇప్పటికే వినాయకచవితి ఉత్సవాల నిర్వహణ కమిటీలు ఏర్పడ్డాయి. విగ్రహాల తయారీ కూడా ఊపందుకుంది. విగ్రహాల తయారీకి వాడే పీఓపీ, రసాయనాల వెనుక ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టర్‌ ఆఫ్‌ ప్యారిస్‌ (పీఓపీ)తో విగ్రహాలు వద్దని, మట్టి విగ్రహాలే ముద్దని చెబుతున్నారు. ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత గుర్తెరిగి మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మట్టి ప్రతిమలకు జై కొడదాం...

ఆధ్యాత్మిక విశేషం..



వినాయక చవితి పండుగ సందర్భంగా భౌతికంగా చేసే పూజల వెనుక ఆధ్యాత్మిక విశేషాలు ఉన్నాయి. వినాయకుడిని మట్టితో చేసి చెరువు నీటిలో నిమజ్జనం చేస్తారు. మనిషిని దేవుడు మట్టితో చేశాడని, ఈ మనిషి ఎంత గొప్ప వాడినని విర్రవీగినా చివరికి ఆ మట్టిలోనే కలిసిపోక తప్పదన్న తత్వం ఈ పండుగ ద్వారా గ్రహించాల్సి ఉంటుంటి. ప్రకృతి పరంగా ఎప్పుడూ ఏ దేవుడికీ వాడని పూలను, గరికను, వెలగపండ్లను ఈ పండుగకు వాడతారు. సృష్టిలో ప్రతి చిన్న, పెద్ద మొక్కలు, పూలు చివరికి గడ్డి కూడా పనికొస్తుందని గ్రహించాల్సి ఉంటుంది. – విద్వాన్‌ సొట్టు సాంబమూర్తి, వేద పండితుడు, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త, కడప

సంప్రదాయం...



వినాయక చవితి ప్రకృతి సహజమైన పండుగ. విగ్రహాలను కూడా ప్రకృతి సహజమైన వస్తువులతోనే తయారు చేసుకోవాలి. భారీ విగ్రహాలను కూడా గోతం పట్టలు, చాక్‌ పౌడర్, చింతపిక్కల గుజ్జు, టెంకాయ పీచుల తో తయారు చేస్తున్నారు. పీఓపీ విగ్రహాలు పర్యావరణానికి హాని చేస్తాయి. అందులోని రసాయనాలతో ప్రమాదముంది. – ఎం.ప్రసాద్‌రెడ్డి, నిర్వాహకులు, పర్యావరణ మిత్ర సమూహం, కడప



మట్టి గణపతి మనసాస్మరామి

పీఓపీ విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు • మట్టి వినాయకుడికి జై కొడదాం

కడప కల్చరల్‌/బద్వేలు/ రాజంపేట టౌన్‌/ జమ్మలమడుగు రూరల్‌ :

పండుగ అంటే అందరికీ ఆనందమే! పండుగ సందర్భంగా సంతోషాలు ఆస్వాదించవచ్చని, అందరూ కలిసి మెలిసి ఆనందంగా గడప వచ్చని భావిస్తారు. ముఖ్యంగా వినాయక చవితి పండుగ హడావుడే వేరు. అందరూ కలిసి ఆనందంగా..భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాల్సిన వినాయక చవితి పండుగ రానురాను పలు సమస్యలకు కారణమవుతోంది. 10 నుంచి 15 అడుగుల వినాయక విగ్రహాలను ఎక్కువ మంది ప్లాస్టర్‌ ఆఫ్‌ పారిస్‌ (పీఓపీ)తో తయారు చేస్తుండడంతో జల కాలుష్యం, తద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే మట్టి వినాయకుడి విగ్రహాలు వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

- వినాయక చవితిపండుగలో ఆకర్షణ, గొప్పతనం కోసం వీధి కూడళ్లలో పీఓపీతో తయారు చేసిన భారీ వినాయక విగ్రహాలను ఉపయోగిస్తున్నారు. పీఓపీలో పలు కాలుష్య కారకాలు ఉండడంతో నిమజ్జనం తర్వాత నీటి వనరులు ముఖ్యంగా చెరువులు కాలుష్య కాసారాలుగా మారిపోతున్నాయి.
- మన విగ్రహమే భారీగా ఉండాలని భావిస్తున్న వారంతా భారీ సైజులో పీఓపీ విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ నిమజ్జనం తర్వాత పరిణామాల గురించి ఆలోచించడం లేదు. ఎక్కువ ఎత్తుగల విగ్రహాలను నిమజ్జనం చేసినపుడు ఎక్కువ పీఓపీ ద్వారా ఎక్కువ స్థాయిలో రసాయనాలు నీటిలో కలుస్తాయి. ఇలా వందల కొద్ది విగ్రహాలను నిమజ్జనం చేసినపుడు ఆ నీళ్లు బాగా కలుషితమవుతాయి.



పీఓపీ, రసాయనిక రంగులు వాడిన ఇలాంటి విగ్రహాలు వద్దని నిపుణులు సూచిస్తున్నారు..

ఇలా చేద్దామా?

- చవితి పందిళ్లు ఏర్పాటు చేసే వారికి సంబంధిత అధికారులు పీఓపీ విగ్రహాల వల్ల ఏర్పడే దుష్ప్రభావాలను వివరించాలి. ఎంతటి ప్రమాదాలకు దారి తీస్తాయో తెలిపే కరపత్రాలను, బ్రోచర్లను అందజేశాలి.
- ఇకపై పీఓపీ విగ్రహాలను అనుమతించేది లేదని స్పష్టం చేయాలి.
- పీఓపీ విగ్రహాలకు అధికారులు అనుమతులు ఇవ్వకూడదు. పీఓపీ విగ్రహాలు వాడబోమని కమిటీ నాయకులతో లిఖితపూర్వకంగా హామీ తీసుకోవాలి. అలా హామీ ఇచ్చిన వారికి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి.
- పండుగ రోజున ఉదయాన్నే ప్రతి విగ్రహం వద్దకు వెళ్లి పరిశీలించాలి. ఇచ్చిన హామీకి విరుద్ధంగా పీఓపీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉంటే తొలగించాలని చెప్పాలి. లేకుంటే జరిమానా తప్పదని హెచ్చరించాలి.
- ఇక మీదట పీఓపీతో విగ్రహాలు తయారు చేయవద్దని, విగ్రహాలకు కేవలం సహజ రంగులనే వాడాలని ఆ విగ్రహాలను తయారు చేసే రాజస్థానీ కళాకారులకు సూచించాలి.

పీఓపీతో అనర్థాలు...

- పీఓపీ భూమిలో త్వరగా కరగదు. జిప్సంగా మారి కాలుష్యానికి కారణమై నీటిలోని ప్రాణవాయువును తగ్గిస్తుంది. దీంతో జలచరాల జీవనానికి ముప్పు ఏర్పడుతుంది.
- భూమిలోకి నీటిని పోని వ్వదు. దీంతో నీరు ఆవిరై వృథా అవుతుంది. నీటిలో కూడా త్వరగా కరుగదు.
- నీటి కాఠిణ్యాన్ని పెంచి నాణ్యతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.
- నీటిలోకి చేరిన పీఓపీ ఆమ్లత్వాన్ని, టీడీఎస్‌(టోటల్‌ డిస్సాల్వ్‌డ్‌ సాలిడ్స్‌) శాతాన్ని పెంచుతాయి.
- పీఓపీతో పాటు ఉపయోగించే రంగులతో హానికరమైన పాదరసం, కాడ్మియం, సీసంలు నీటిలో చేరతాయి. ఈ నీటిని తాగితే కిడ్నీ, నాడీ వ్యవస్థకు సంబంధించిన రోగాలు వస్తాయి.



సహజ రంగులు వాడాలి..


కాలుష్యాన్ని నివారించగలిగే శక్తి మన చేతుల్లోనే ఉంది. పీఓపీ విగ్రహాలు, వాటికి వేసే కృత్రిమ రంగులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయి. ఈ రంగుల ఫలితంగా చర్మ వ్యాధులతోపాటు దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదముంది. అందుకే విగ్రహాలకు సహజమైన రంగులనే వాడాలి. అందమైన విగ్రహాల పేరుతో ఎంతో డబ్బు ఖర్చు చేసి పర్యావరణ కాలుష్యానికి మనమే కారణం అవుతున్నాం.
– డాక్టర్‌ ఆర్‌.రంగనాథరెడ్డి, కడప

పీఓపీతో ప్రమాదం..



ప్లాస్టర్‌ ఆఫ్‌ ప్యారిస్‌ వినాయకుడి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమైపోతుంది. విగ్రహాలకు వాడిన కెమికల్స్‌ నీటిలో కరిగి విషంగా మారిపోతుంది. ఆ నీటిని తాగిన వారికి ఊపిరితిత్తుల జబ్బులు, కడుపునొప్పి, ఎముకల్లో పటుత్వం కోల్పోవడం, క్యాన్సర్‌ వచ్చే ప్రమాదం ఉంది. – డాక్టర్‌ రామేశ్వరుడు, సూపరింటెండెంట్, జమ్మలమడుగు

పీఓపీ కంటే రంగులు చాలా ప్రమాదం:



పీఓపీ కంటే విగ్రహాల తయారీలో వాడే రంగులు చాలా ప్రమాదకరం. నీటిలో పీఓపీ రసాయనాలు కలిస్తే వాటి ద్వారా దీర్ఘకాలంలో వ్యాధులు వస్తాయి. రంగులలో చాలా రకాల రసాయనాలు ఉంటాయి. వీటి ద్వారా చర్మవ్యాధులతో పాటు కిడ్నీ, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. – చిరంజీవరెడ్డి, వైద్యులు, కడప

ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:



పీఓపీ విగ్రహలకు బదులు మట్టి విగ్రహాలను వాడాలి. రంగులు లేని బంకమట్టితో విగ్రహాలు వినియోగించడం ఉత్తమం. సహజ రంగులైన పసుపు, కుంకుమలతో విగ్రహాలను అలంకరించాలి. వీటితో ఎటువంటి హానీ లేకపోగా పర్యావరణ రక్షణ జరుగుతుంది. – డాక్టర్‌ సి.నాగేశ్వరరెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు, బద్వేలు

ప్లాస్టర్‌ ఆఫ్‌ ప్యారిస్‌తో కంటి చూపుపై ప్రభావం..



నీళ్లలో పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేస్తే ఆ నీటిని వాడే సమయంలో కళ్లలో నీరు పడితే కంటి చూపు దెబ్బతినే ప్రమాదముంటుంది. చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంది. జలరాసులు చనిపోతాయి. పీఓపీ విగ్రహాల వల్ల నీరు కలుషితమై తద్వారా పండే పంటలు దెబ్బతింటాయి. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే కొలువుదీర్చాలి.
– జీ.చక్రధర్‌రాజు, నేషనల్‌ గ్రీన్‌కోర్‌ జిల్లా కో-ఆర్డినేటర్, రాజంపేట



విభరాపురంలో మట్టి వినాయకుడి విగ్రహానికి మెరుగులు దిద్దుతున్న ఉత్తయ్య

వినాయక చవితి అంటే ఊరంతా సందడి..
వీధుల్లో విగ్రహాలు కొలువుదీర్చి పూజలు చేస్తారు..
చాలా మంది పీఓపీ ప్రతిమలను తెస్తారు..
నిపుణులు మట్టి బొమ్మలకే ప్రాధాన్యం ఇవ్వాలంటారు..
అతి కొద్ది మందే ఈ సూచన పాటిస్తారు..
ఆ కోవలో కమలాపురం మండలం
విభరాపురం వాసులు నిలుస్తున్నారు..
బంకమట్టితో గణనాథుడి
విగ్రహాన్ని తయారు చేసుకుంటున్నారు..
పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు..
ఆదర్శంగా నిలుస్తున్నారు..

మట్టి గణేషా నమో నమామి

విభరాపురం (కమలాపురం):

'మా కాలనీలో రెండు వారాల ముందే వినాయక చవితి సంబరాలు ప్రారంభం అవుతాయి.. విగ్రహం కొనుక్కోవడంలో కంటే సొంతంగా తయారు చేసుకొని పండుగ చేసుకోవడంలో ఉన్న అనుభూతి.. ఆనందం వేరు' అని కమలాపురం మండలంలోని విభరాపురం దళితవాడ కొత్తకాలనీకి చెందిన నివాసితులు ఉత్తయ్య, ప్రసాద్, బాలచెన్నయ్య తదితరులు అంటున్నారు.

- కొత్తకాలనీకి చెందిన తిప్పాయపల్లె ఉత్తయ్య 20 ఏళ్ల నుంచి వినాయక చవితి పండుగకు వినాయకుని విగ్రహం సొంతంగా తయారు చేస్తున్నాడు. కాలనీలో చందాలు పోగుచేసి తయారు చేసిన విగ్రహం వద్ద పూజలు చేస్తే చాలా ఆనందంగా ఉంటుందని వారంటున్నారు.
- రు.10 వేలు విలువ జేసే విగ్రహం కేవలం రు.2500 తయారు చేసుకుంటున్నామని వారంటున్నారు. వినాయక చవితికి 15రోజుల ముందు నుంచే ఈ విగ్రహం తయారు చేస్తామని, విగ్రహం తయారు చేసినన్ని రోజులు పిల్లలు సహా పెద్దలు, వృద్ధులు కూడా అక్కడే ఉండటంతో పండుగ వాతావరణం నెలకొంటుంది.
- విగ్రహ తయారీ దారుడు ఉత్తయ్య అదే గ్రామానికి చెందిన వడ్ల నారాయణ వద్ద చిన్నప్పటి నుంచి వడ్రంగి పని నేర్చుకున్నాడు. గురువు ఆదేశాల మేరకు చిన్నప్పుడు మట్టితో చిన్న చిన్న గణపతి విగ్రహాలు తయారు చేసే వాడు. ఆ అనుభవంతో కాలనీ ఏర్పడిన సమయంలో (20ఏళ్ల క్రితం) మట్టితో గణపతి విగ్రహం చేసి వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కాలనీలో ప్రతి ఏటా విగ్రహం సైజు పెంచుతూ తయారు చేస్తున్నాడు.
- మొదట్లో కేవలం బంక మట్టితో మాత్రమే విగ్రహం తయారు చేసేవారు. సైజు పెరగడంతో బరువు ఎక్కువ అవుతున్న కారణంగా ప్రస్తుతం వరి చెత్త, కాగితాలు, అట్టలు, వెదురు కట్టెలతో ఆకారం తయారు చేసి తర్వాత మట్టి పోత పోస్తున్నాడు. అనంతరం సహజ రంగులు వేసి విగ్రహం తయారు చేస్తున్నాడు. దీంతో విగ్రహం బరువు తక్కువగా ఉంటుందని వారంటున్నారు.

సంతోషంగా ఉంది



సొంతంగా తయారు చేసిన వినాయకుని విగ్రహాలతోనే 20 ఏళ్ల నుంచి కాలనీలో పండుగ జరుపుకుంటున్నాం. పగలు వడ్రంగి పని చేసి, సాయంత్రం, రాత్రిళ్లు మాత్రమే విగ్రహం పని చేస్తా. నాతో పాటు కాలనీ వాసులు కూడా విగ్రహం తయారీకి సహకరిస్తున్నారు. అందరం కలసి పండుగ సంతోషంగా జరుపుకుంటాం. విగ్రహం చేసినన్నాళ్లు పిల్లలు, పెద్దలు అంతా ఇక్కడే ఉంటారు. రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు పని చేస్తా.
– ఉత్తయ్య, విగ్రహ తయారీ దారుడు, విభరాపురం కొత్తకాలనీ





చిన్నారి సృజన..

ఎక్సైజ్‌శాఖ డెప్యూటీ కమిషనర్ ఏనుగుల చైతన్య మురళి కుమారుడు ఏనుగుల ఆదిత్య ధన్వి (కాన్షీరామ్‌) మట్టితో వినాయక విగ్రహాలు రూపొందించాడు. ఏడవ తరగతి చదువుతున్న ఈ బాలుడు 50కి పైగా మట్టి విగ్రహాలను తయారు చేసి స్థానిక ప్రముఖులకు విక్రయించాడు. అందరూ మట్టి వినాయకుడినే పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరాడు.
– కడప కల్చరల్‌



శ్రీ ఆంజనేయం..

వేంపల్లె : గండిలో పాపాఘ్ని నదిలో వీరన్నగట్టుపల్లె బ్రిడ్జి వద్ద వేంపల్లెకు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పాపాఘ్ని నదిలోని ఇసుకలో ఆంజనేయుని చిత్రాన్ని ఆకర్శణీయంగా తీర్చిదిద్దారు. ఆ దారిన వెళుతున్న భక్తులంతా ఈ చిత్రాన్ని చూసి ఆశ్చర్య చకితులయ్యారు. ఇదే పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అక్కడున్న కాశినాయన క్షేత్రం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పాములూరుకు చెందిన పాములూరు టైగర్స్ పేరిట యువకులు గండిరోడ్డులో అన్నదానం చేశారు. అలాగే వేంపల్లెకు చెందిన యువకులు గండిలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



గండి క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో అంజన్న

జై చిరంజీవా...



గండిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తజనం



గండిలో స్వామి దర్శనానికి తరలివచ్చిన జనం

శ్రావణ శనివారం సందర్భంగా గండి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించి అంజన్నను దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేర్చుస్వామి అంటూ వేడుకున్నారు. – చక్రాయపేట

వెల్లాలలో పూజలు



శ్రావణ శనివారం కావడంతో వెల్లాలలోని సంజీవరాయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం స్వామివారిని ఊరేగింపును నిర్వహించారు. – ప్రొద్దుటూరు (రాజుపాళెం)